


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబరు 3, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## కౌంటింగ్‌కు అంతా రెడీ


- ఉత్కంఠలో పార్టీలు, అభ్యర్థులు
- బయటపడనున్న నాయకుల భవితవ్యం
- ఆదివారం 8 గంటలకు మొదలవనున్న కౌంటింగ్ ప్రక్రియ
- ప్రతి నియోజకవర్గంలో లెక్కింపు కోసం 14 చొప్పున టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరో టేబుల్‌ను ఏర్పాటు



హైదరాబాద్

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఉత్కంఠ ఆదివారం వీడనుంది. నెల రోజులపాటు విస్తృత ప్రచారం చేసిన నాయకుల భవితవ్యం బయటపడనుంది.. ఆదివారం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవనుంది.. అందుకోసం ఎలక్షన్ కమిషన్ అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠగా మారిన క్రమంలో అధికార బీఆర్ఎస్ మళ్లీ అధికారాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌తో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్.. ఎగ్జామ్ పోల్స్ తమకు శుభవార్తను అందిస్తాయని ఆశ భావం వ్యక్తంచేస్తోంది. ఈ ఉత్కంఠ భరితమైన పోరుకు సర్వం సిద్ధమైంది. ప్రతి నియోజకవర్గంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన అనంతరం అరగంట తర్వాత ఈవీఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. ఇక హైదరాబాదులో 15 నియోజకవర్గాలకు గాను కౌంటింగ్ సెంటర్స్ ను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గంలో లెక్కింపు కోసం 14 చొప్పున టేబుళ్ల,

## రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్




- వైన్స్, రెస్టారెంట్లు బంద్
- ఎన్నికల ఫలితాల వేళ తెలంగాణ వ్యాప్తంగా ఆంక్షలు
- ఎన్నికల ఫలితాలు వెలువడనున్న వేళ పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం
- శాంతిభద్రతల నిర్వహణలో భాగంగా 3వ తేదీ ఉదయం 6 నుంచి 4వ తేది ఉదయం 6 గంటల వరకూ మద్యం విక్రయాలు నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఆదివారం (డిసెంబర్ 3) ఉదయం 6 నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిషేధాజ్ఞలు అమల్లో ఉండనున్నాయి. శాంతిభద్రతల నిర్వహణలో భాగంగా నగరంలో 3వ తేదీ ఉదయం 6 నుంచి 4వ తేది ఉదయం 6 గంటల వరకూ మద్యం విక్రయాలు నిలిపివేయాలని, రెస్టారెంట్లు, -మిగతా3లో



## కాంగ్రెస్ అప్రమత్తం

- ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధం
- ఫలితాల్లో పార్టీకి పూర్తి ఆధిక్యం వస్తే ఓకే
- లేదంటే బెంగలూరు క్యాంపునకు ఎమ్మెల్యేలు
- రంగంలోకి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే
- ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే
- హైదరాబాద్‌కు పార్టీ అభ్యర్థులు!
- వారి తరపున ధ్రువీకరణ పత్రాలు
- తీసుకోనున్న చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు
- కౌంటింగ్ కేంద్రాలకు ఏఐసీసీ పరిశీలకులు
- అభ్యర్థులను తీసుకొచ్చే బాధ్యతా వారిపైనే

## నీటి విడుదల ఆపండి

- కుడికాలువకు నీటి విడుదల అడ్డుకోండి..
- కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు తెలంగాణ లేఖ
- రంగంలోకి కేఆర్ఎంబీ, కేంద్ర అధికారుల బృందం..
- డ్యామ్‌ను సందర్శించి నీటి విడుదల ఆపాలని ఆదేశం
- తొలుత ససేమిరా అన్న ఆంధ్రప్రదేశ్ అధికారులు..
- ఎట్టకేలకు నాగార్జునసాగర్ 5వ గేటు మూసివేత
- డ్యామ్ వద్దకు చేరుకొన్న సీఆర్పీఎఫ్ బలగాలు..
- ఏపీ వైపు నుంచి బలగాలను రానివ్వని అధికారులు
- తెలంగాణ రాష్ట్రం వైపు నుంచి సీఆర్పీఎఫ్ స్వాధీనం..
- 6న తెలంగాణ, ఏపీ అధికారులతో కేంద్రం భేటీ





## ఓట్ల లెక్కింపుపై అప్రమత్తం

- ఏజెంట్లు, అభ్యర్థులు సమన్వయం చేసుకోవాలి
- ఎగ్జిట్ పోల్స్‌తో అయోమయానికి లోనుకావద్దు
- 2018లో ఎగ్జిట్ పోల్స్ బోల్తా
- హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తాం
- ఉత్సవాలకు సిద్ధంగా ఉండండి
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, డిసెంబర్ 2 : ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆదివారం కౌంటింగ్ ఏజెంట్లు సమన్వయంతో వ్యవహరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పార్టీ ఏజెంట్లకు, అభ్యర్థులకు సూచించారు. శనివారం పార్టీ కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కౌంటింగ్ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

## ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు: బీర్ల ఫౌండేషన్ ఇంఛార్జి ఉప్పలయ్య



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 02 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బడుగు బలహీనవర్గాలకు అండ దండగా యూత్ ఐకాన్ గా కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ పార్టీలు బలపరిచిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం ఎన్నికల నోటిఫికేషన్ మొదలు ఎన్నికల ముగింపు వరకు రాత్రి పగలు లేకుండా శక్తి వంచన లేకుండా అహర్నిశలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ టీడీపీ సీపీఐ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులకు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెల్పిన బీర్ల ఫౌండేషన్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సారగండ్ల నరేష్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 02 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి సంబంధించిన భువనగిరి ఝాన్సీ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. ఆమెకు ఇద్దరు కుమారులు వారికి సారగండ్ల నరేష్ పదివేల ఆర్థిక సాయం అందజేశారు. సారగండ్ల నరేష్ మాట్లాడుతూ ఎవరికీ ఏ ఆపద వచ్చిన నేను అందుబాటులో ఉంటాను. అందరినీ ఆదుకుంటాను అని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తవిటి మల్లారెడ్డి, ఎంపీటీసీ బండ నరసయ్య, దయ్యాల శివుడు, దయ్యాల శ్రీహరి, పత్తూరి శంకర స్వామి, దాసరి చంద్రయ్య, దుంపలి మల్లారెడ్డి, మాస్కాపురం లక్ష్మీనారాయణ, ఎద్దు వెంకన్న, మాస్కాపురం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మరణించిన ఉడత కరుణాకర్ కు పైళ్ళ ఫౌండేషన్ ద్వారా 15000/ వేల ఆర్థిక సహాయం

### కర్ణకర్ కుటుంబ సభ్యులకు అందజేసిన యువజన సంఘం సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిబస్వాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఉడుత కరుణాకర్ కుటుంబ సభ్యులకు పైళ్ళ ఫౌండేషన్ ద్వారా 15 వేల ఆర్థిక సహాయాన్ని యూత్ సభ్యులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య యూత్ అధ్యక్షులు సామల వినయ్ ఉడుత నవీన్ రాసాల శ్రీశైలం పులి లక్ష్మీనరసయ్య ఉడుత వెంకటేష్ బరిగే నరేష్ ఉడుత నరేష్ ఉపేందర్ రాజు అరముల్ల కృష్ణ వ్రత పోచయ్య చిట్టిబాబు చిక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సోమవరపు లక్ష్మీనారాయణ గుప్తా కుమారుడి వివాహనికి హాజరైన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 02 : హైదరాబాద్ కొత్తపేట రాజధాని గార్డెన్స్ లో పోచంపల్లి మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సోమవరపు లక్ష్మీనారాయణ గుప్త కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి , పోచంపల్లి జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, పోచంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి , పోచంపల్లి పిఎసిఎస్ చైర్మన్ కందటి భూపాల్ రెడ్డి , భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి , పోచంపల్లి ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బత్తుల మాధవి శ్రీశైలం , మేకల దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సరస్వతి మరియు తదితరులు పాల్గొన్నారు.




## మిర్యాలగూడ లో గెలుపు మాదే అంటున్న అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే

మిర్యాలగూడ, డిసెంబర్ :-2 (వార్త మిర్రర్ )ఋ- మిర్యాలగూడ శాసనసభ స్థానానికి జరిగిన ఎన్నికలలో ప్రధానంగా బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ తీవ్రంగా కొనసాగింది. నియోజకవర్గంలో 2,31,391 ఓట్లకు గాను 1,93,466 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల కంటే ఈ ఎన్నికలలో పోలింగ్ శాతం తగ్గింది. నియోజకవర్గ వ్యాప్తంగా 263 పోలింగ్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఓటును ఈవీఎం లో నిక్షిప్త పరిచారు. ఎన్నికల అనంతరం వివిధ పార్టీ నాయకులు బూత్, గ్రామాల వారిగా తమ కు ఎన్ని ఓట్లు వస్తాయో నని పార్టీల నాయకులతో చర్చించి గెలుపు తమదే నని భరోసా లో ఉన్నారు. నియోజకవర్గంలోని మండలాలలో ఓటింగ్ శాతం పెరిగిన పట్టణంలో పోలింగ్ శాతం తగ్గింది. మిర్యాలగూడ పట్టణంలో మొత్తం 88 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణంలో ఓటర్లు నిశ్శబ్ద వాతావరణంలో ఓట్లు వేశారు. తాము ఏ పార్టీకి ఓట్లు వేశాము చెప్పకుండా ఉండటంతో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఓటర్ల నాడిని తెలుసుకో పోయారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టణ ఓటర్లు ఓట్లు వేస్తున్నారని ప్రచారం జరగటంతో చివరి రెండు గంటలలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేశారని ప్రచారం ముమ్మరంగా జరిగింది. మాడుగులపల్లి, వేములపల్లి , మిర్యాలగూడ , దామరచర్ల, అడవిదేవుల పల్లి మండలాల్లోని గ్రామాలలో టిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కొన్ని గ్రామాలలో టిఆర్ఎస్ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వస్తాయని, కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి అధిక సంఖ్యలో ఓట్లు వచ్చాయని ఇరు పార్టీల నాయకులు అనుకుంటున్నారు కానీ వివిధ గ్రామాలలోని ఓటర్లు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు ఎక్కువ శాతం లో వేశారని తెలుస్తుంది . పట్టణంలో ఓటు పోలింగ్ శాతం తగ్గిన, సైలెంట్ వాతావరణంలో పట్టణ ఓటరు తీర్పుపై ప్రధానంగా అభ్యర్థికి విజయ అవకాశాలు ఉండవచ్చునని రాజకీయ విశ్లేషణకుల అభిప్రాయం.



## మృతి చెందిన కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఐలన్న ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 02 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంమొరిపిరాల గ్రామానికి చెందిన శ్యామల అశోక్ తండ్రి శ్యామల భిక్షపతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు ఉదయం మరణించడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, కాంగ్రెసు మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మొరిపిరాల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి బీర్ల ఐలన్న బీర్ల ఫౌండేషన్ తరపున వారి కుటుంబానికి ?5000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు ఎ శంకరయ్య,కే నర్సిరెడ్డి, ఎస్ నాగచారీ, ఉపేందర్ చారి,వి సత్యనారాయణ,ఉప్పలా చారి,యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్యూఐకి చెందిన నవీన్ రెడ్డి, హర్ష గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న మొర్పిరాల గ్రామ యువత

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 02 : యజమానులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మొరిపిరాల గ్రామంలో అనారోగ్యంతో అకస్మాత్తుగా చనిపోయిన పబ్బోజు వెంకటేష్ కూతురు శృతికి గ్రామ యువత తమ మానవత్వాన్ని చాటుకున్నారు..గత నెల రోజుల క్రితం చనిపోయిన ఆ అమ్మాయి కోసం తమ గ్రామ ప్రజలు మరియు యువకులు తమ వంతు సాయం చేశారు .బిడ్డని కోల్పోయిన తన తల్లిదండ్రులకు ఓదార్పు ఇస్తు 13000 రూపాయలు వాళ్ల తల్లికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూవజన మండలి అధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా మా గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలకు సాయం చేస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ , గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు కూడా చేస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామ శ్రవణ్ కుమార్,ముద్దసాని మధుకుమార్,దేవళ్ళ శ్రీకాంత్,ముద్దసాని మధు,శిలోజు సాయికుమార్, సామ ప్రవీణ్ కుమార్ పెద్దలు ముప్పిడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేదారి సతీమణి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 02 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పచ్చర్లబోడు తండా గ్రామంలో మాజీ సర్పంచ్ కేదారి సతీమణి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , స్థానిక సర్పంచ్ రెడ్డి, ఆకుతోటబాయితండ సర్పంచ్ సుధాకర్,బిఆర్ఎస్ నాయకులు ఎండి సాజిత్ , డొప్ప వెంకటేష్ , యాట కుమార్ , ఎండి మోహిన్ , ఎండి అతిక్ , గోపి , నరేష్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.





## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి)

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 2పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ లోనే ప్రతిరోజు చెత్తను వేయాలని కోరారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేసినచో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ని అనుసరించి చర్యలు తీసుకొనునట్లు తెలిపారు. గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పనులు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, సిబ్బంది పాల్గొన్నారు



## చెత్త,చెదారంతో పొంచి ఉన్న ప్రమాదం ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో అంగన్వాని కేంద్రంలో అంగన్వాడి చుట్టూ పక్కల చెత్త చెదారం ఉండడం వల్ల పాములు,తెళ్లు ఆవరణలో తిరగడం వల్ల ఏ పక్క నుండి ఏ విషసర్పాలు వస్తాయనో పిల్లలు చాలా భయభ్రాంతులు గురి అవుతున్నారు. కనీస సౌకర్యాలు నీళ్లు దూరంగా ఉండడం వల్ల అంగన్ వాడి పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు సకాలంలో స్పందించి మా యొక్క సమస్యలు తీర్చాలని అంగన్వాడిటిచర్,ఆయాకోరుతున్నారు.



## సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజా పోరాటాలు

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ, డిసెంబర్ :- 2 (వార్త మిర్రర్ )పజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజా పోరాటం నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు .శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో డబ్బులు మద్యం మాంసం విచ్చలవిడిగా పంపిణీ చేసి ఓటర్లను ప్రోలోబ పెట్టారని ఆరోపించారు. కోట్ల రూపాయలు చేతులు మారిన, బహిరంగంగా ఓటుకు నోటు ఇచ్చిన, డబ్బు మద్యం మాంసం విచ్చలవిడిగా అందజేశారని అయినప్పటికీ ఎన్నికల అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఏర్పడే కొత్త ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు ప్రధానంగా అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఎప్పుడు ఉంటుందని ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తే పోరాటాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని చెప్పారు. ప్రజా ఉద్యమాలతో సమస్యలు పరిష్కారమైనంతవరకు వరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తా ఉన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్లపాడు, రవి నాయక్, శశిధర్ రెడ్డి రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, గోవర్ధన, రెండి శ్రీనివాస్, సైదులు, సైదమ్మ, కరిమునిసా బేగం, అరుణ పాల్గొన్నారు.

## 5 న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 19 సాఫ్ట్ బాల్ బీచ్ వాలీబాల్

### బాల బాలికల జట్ల ఎంపికు

మిర్యాలగూడ, డిసెంబర్ :- 2 ( వార్త మిర్రర్)స్కూల్ గేమ్ ఫెడరేషన్ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి (సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి, నల్లగొండ) సాఫ్ట్ బాల్ , బీచ్ వాలీబాల్ అండర్ 19 సంవత్సరాల బాల,బాలికల జిల్లా జట్ల ఎంపికలు ఈనెల 5వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియం లో జరుగుతాయని. అండర్ 19 సంవత్సరాల హెచ్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఇందిర తెలియ చేశారు. ఈ క్రీడా జట్ల ఎంపికలో పాల్గొనే ఆసక్తిగల క్రీడాకారులు బోనాఫైడ్ తో పాటు పదవ తరగతి మెమో తో హాజరు హాజరు కావాలని తెలియజేశారు. వివరాల కోసం కె, నర్సిరెడ్డి పిడిఈ నెంబరు 9440072854 కు ఫోన్ చేసి సంప్రదించ వచ్చును.




## ట్రాన్స్ జెండర్లు ఓటు వినియోగించేలా చైతన్య పరిచాము ట్రాన్స్ జెండర్ల నోడల్ అధికారి మమత

మిర్యాలగూడ, డిసెంబర్ 2:-( వార్త మిర్రర్) -తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని తమ శాఖ చైతన్య పర్చడంతో 39 మంది ట్రాన్స్ జండర్లలో 32 మంది ఈ విధంగా 82.05% ట్రాన్స్ జెండర్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారనీ ఐసిడిఎస్ పిఓ ఆర్. మమత తెలిపారు. మిర్యాలగూడలోని నాగార్జున కళాశాల ఆదర్శ పోలింగ్ స్టేషన్ లో ట్రాన్స్ జండర్లు తమ ఓటును వినియోగించిన విధానాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ వికలాంగులు, వయోవృద్ధులు (80o) ట్రాన్స్ జెండర్ నోడల్ ఆఫీసర్,సీడీపీఓ మమత దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క ట్రాన్స్ జండర్లు ఓటు హక్కును వినియోగించుకోవడానికి, గత కొంత కాలంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ చొరవ తీసుకొని, నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క ట్రాన్స్ జండర్ ని సమీప అంగన్వాడీ టీచర్స్ ద్వారా గుర్తించి, వారికి ఫార్మ్ 8 ద్వారా ఓటును నమోదు చేయించి, నిరంతర పర్యవేక్షణ జరిపించి, ఓటు హక్కును పొందేలా చొరవ తీసుకున్నారు. నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని పెంపొందించారు. నియోజకవర్గం లో 5 ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అందంగా, ఆకర్షణీయంగా పువ్వులతో, బెలూన్లతో అలంకరించారు. ప్రత్యేకతలను కల్పించినందుకు ట్రాన్స్ జెండర్ నాయకులు దీరావత్ బాలమ్మ సంతోషించి తమకు విధమైన ప్రత్యేకతతో గుర్తించి, సహకరించి ఓటు వేయించినందుకు, ట్రాన్స్ జెండర్ల అందరి తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టరాల్ ఆఫీసర్ రాంబాబు, నోడల్ ఆఫీసర్ పి.రేవతి బి.నాగమణి, ఎ.అంజలీ దేవి ట్రాన్స్ జెండర్లు బాలమ్మ, గాయత్రి, శ్రావణి, శ్రీజ, భవ్య, సాయి పల్లవి, మానస పాల్గొన్నారు..



## ఘనంగా అయ్యప్ప పటం పూజ

అడ్డగూడూరు డిసెంబర్ 2 ( వార్త మిర్రర్ న్యూస్)మానాయికుంట గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వాముల పటం పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మానాయికుంట గ్రామానికి చెందిన కన్నేస్వామి మార్త సైదులు గృహం వద్ద శనివారం అయ్యప్ప స్వాములకు దాసరి వీరన్న గురుస్వామి ఆధ్వర్యంలో పాటం పూజ నిర్వహించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో స్వాములు డి.కృష్ణ ,జాలే నరేష్, కప్పల చింటూ, కత్తుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

## మార్పు రావాలి ప్రజల స్థితిగతులు మారాలి

## భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కొత్త రామచంద్రు



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 2యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కొత్త రామచంద్రు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఇండిపెండెంట్ బరిలో నిలిచిన అభ్యర్థులు గెలిచినవారు ఎవరైనా ఇతర పార్టీలోకి కండువా కప్పుకొని వెళ్లకూడదు అని ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, అదేవిధంగా పార్టీలు మారకుండా ప్రతిపక్షంలో కూర్చొనైనా ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడాలని లేనిపక్షంలో ప్రజాస్వామ్యం కుంటుపడుతుందని అన్నారు,ఒక పార్టీలో గెలిచి అధికార దాహం కోసం మరొక పార్టీ కండువా కప్పుకొని ఆ పార్టీలో చేరడం చేయకుండా ఉండాలని,బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేయాలని 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చామని, వాళ్లు చేసింది ఏమీ లేదని,ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఖచ్చితంగా ప్రభుత్వం మారుతుందని వారన్నారు,ఈ ప్రభుత్వ పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి మధ్యతరగతి కుటుంబాల వారికి ఉద్యమకారులందరికి అన్యాయం జరిగిందని మార్పు జరిగి నూతన ప్రభుత్వం అధికారంలోకి రావాలని నా ఆకాంక్ష అని అన్నారు,ధరణి పోర్టర్ ని రద్దు చేయాలని,కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ వెయ్యాలని,నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజాస్వామ్యాన్ని రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని వారన్నారు.



## కల్వర్ట్ నిర్మించాలని పురుగుల మందు డబ్బాతో రైతు ఆందోళన

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 2 డిసెంబర్భీమదేవరపల్లి: రోడ్డు నిర్మాణంలో భాగంగా కల్వర్టు నిర్మించాలని ఓ రైతుమందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగిన సంఘటన మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో శనివారం నాడు చోటుచేసుకుంది గట్ల నర్సింగాపురం గ్రామం నుండి కొత్తకొండ గ్రామానికి నూతనంగా రహదారి నిర్మాణం గత కొన్ని రోజులుగా జరుగుతుంది కాగా మండలంలోని ముస్తాపాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు సుధాకర్ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గత కొన్ని రోజులుగా కాంట్రాక్టు నిర్వాహకులకు చెప్పుకుంటూ వచ్చారు దీంతో కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో రైతు మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశాడు



## నిత్యవసర సరుకులు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 2రాయికల్ పట్టణానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు నాగార్జున మరియు ప్రియ పాల ఉత్పత్తుల డిస్ట్రిబ్యూటర్ బొమ్మ కంటి నాగరాజు గౌతమి ల కుమారుడు శ్రీనిక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఇందిర నగర్ కాలనీలోని యాకూబ్ జీ నిరుపేద మహిళ కుటుంబానికి చిన్నారి శ్రీనిక్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఇట్టి సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జన్మదిన వేడుకల పేర డబ్బులు వృధా చేసే కంటే ఇలాంటి నిరుపేదలకు సహాయం చేసినచో వారికి కొన్ని రోజులు ఆకలి తీరుతుంది అని, దాంతో పాటు పిల్లలు చిన్నప్పటి నుండే సేవ భావం అలవడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు కడకుంట్ల జగదీశ్వర్,చింతకుంట సాయికుమార్, కళ్ళెం శ్రీనివాస్, యాచమనేని కిరణ్ రావు, ముత్యంపు రాజు రెడ్డి, కలమడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ డిసెంబర్ 2 : 2023 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటిసారిగా %దీ=గా% పార్టీ కంచుకోట జల్ పల్లి మున్సిపాలిటీ గడ్డ మీద జల్ పల్లి గ్రామములో శ్రీశ్రీశ్రీ.అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి పూజలో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రి గారికి సూరెడ్డి కుటుంబ సభ్యులు మరియు అయ్యప్ప స్వాములు ఘన స్వాగతం పలికారు.ఈ పూజా కార్యక్రమంలో మంత్రి గారితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండల ప్రెస్ క్లబ్ ( జేఏసీ ) నూతన కార్యవర్గంఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 2జగిత్యాల జిల్లా రాయికల్ మండలం స్థానిక శివాజీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు వారిలో అధ్యక్షులు గా వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘు, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సాంస్కృతిక కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజూరెడ్డి,నిజనిర్ధరణ కమిటీ సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్, పటేల్ నరేంధర్, ఎండి ముజాఫర్,గుర్రాల వేణు, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి రమణ, బొంగొని శ్రీనివాస్, కళ్లెం శ్రీనివాస్, కనికరపులక్ష్మన్, ఇమ్మడి విజయ్, అనుపురం లింబద్రి, గౌరవ సలహా దారులు సయ్యద్ రసూల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుమల శంకరయ్య ,టి. గోపాల్ రెడ్డి, గన్నవరం గంగాధర్, పడాల రమేష్, ఓరుగంటి భీమరాజు, సుమారు ముప్పై మంది పాత్రికేయులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించిన కౌంటింగ్ పరిశీలకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 2:-( వార్త మిర్రర్ నల్లగొండ మండల శివారు దుప్పలపల్లి గ్రామంలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ రాష్ట్ర కౌంటింగ్ పరిశీలకులు జయేంద్ర సింగ్ తో కలిసి మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి. చెన్నయ్య శనివారం పరిశీలించారు. ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో పూర్తి ఏర్పాట్లు చేశామని పరిశీలకులకులకు తెలిపారు. అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు కూర్చునే విధంగా ఎప్పటికప్పుడు సమాచారం అందేలా చర్యలు తీసుకున్నామని రిటర్నింగ్ అధికారి అన్నారు




## కండువా వేసుకొని ఉంటే పైసల్ కటాఫ్ అభ్యర్థుల.. డబ్బులు అందక ఓటర్లు గుబులు

డబ్బులు ఇవ్వలేదని ఇంచార్జి లపై ఓటర్లు శత్రువుయ్యారు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్బీఓట్ల పండుగ ముగిసింది ఎక్కడోళ్ళు అక్కడ వెళ్లిపోయారు..కానీ మునుగోడు నియోజకవర్గంలో సంస్థాన్ నారాయణపురం మండలంలో గ్రామాలలో ఓటుకు నోటు వ్యవహారం విచ్చలవిడిగా కొనసాగింది..మూడు పార్టీల అభ్యర్థులు ప్రజలకు ఓటును నోటుతో కొనాలని డబ్బులు ప్రతి ఇంటికి చేరాల్సిన నేపథ్యంలో మెడలో కండువాలు వేసుకొని ఇతర పార్టీ ప్రచారంలో ఉన్న పార్టీ నాయకులను ఇంఛార్జీలు గుర్తించుకొని మనకు పడదు ఈ ఓటు అని కటాఫ్ చేసి..ఇంటిలో కుటుంబ సభ్యులకు పూర్తిగా నోటు ఇవ్వడమే బంజేశారట....ఏంటనిఓటర్లు ప్రశిస్తే...?ముక్కుసూటిగా సమాధానం చెప్పారట...సోపతిగల్ల ఇంఛార్జిలు నువ్ మా ఇంట్లో ఇస్తే నేను మీ ఇంట్లో ఇస్తానని రాయబారం నడుపుకొని నోట్లను మింగేసారట...కొంత మంది మాత్రం ఓటర్లను పట్టించుకోకుండా ఉన్నారని ప్రజలల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి..అడిగితే డబ్బులు లేవని దాబాయిస్తున్నారట.. ఇంఛార్జిలు ఓటర్ల గడప నుండి వెళ్లాలంటే డబ్బులు ఇవ్వలేదని శత్రువులగా చూసే పరిస్థితి నెలకొంది.. మూడవ తారీఖున అభ్యర్థులకు.. ఓటర్ల ఆయుధం ఎంత పనిచేసిందో చూడాలని ప్రజల్లో వాదన..




## వెంకీ వర్సెస్ నాగ్ చిత్ర బృందం తార్నాకలో సందడి చౌరస్తా గణేష్ టెంపుల్ లో పూజలు చేసి క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించిన చిత్రం యూనిట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 2 .. శ్రీవైష్ణవి మూవీ మేకర్స్ బ్యానర్ పై రూపొందుతున్న వెంకీ వర్సెస్ నాగ్ చిత్రం బృందం శనివారం తార్నాకలో సందడి చేసింది. తార్నాక చౌరస్తాలో ని గణేష్ టెంపుల్ లో చిత్ర హీరో నర్సింగ్ వాడేకర్ హీరోయిన్ శివాని మహి, ప్రొడ్యూసర్లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్లు మల్లిగారి ప్రవీణ్ కుమార్, గౌడెల్లి కొండల్ రెడ్డి, కో ప్రొడ్యూసర్ మహేందర్ మాట్లాడుతూ శ్రీవైష్ణవీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నిఖిల్ తేజ దర్శకత్వంలో హీరో ఆకాష్, హీరోయిన్ శివాణిలతో మొట్టమొదటిసారి నిర్మాణం చేస్తున్న ఈ సినిమాను ప్రజలు అదరించాలనీ కోరారు. కామెడీ, ఫ్యామిలీ ఎంటర్టైన్ మెంట్ ప్రధాన ఇతివృత్తంగా చేస్తున్న ఈ సినిమాలో మీర్చి మాధవి, అంజీ మామా వంటి నటులు ఇందులో వివిధ రకాలైన పాత్రలను పోషిస్తున్నారని వివరించారు. ప్రొడ్యూసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తవారికి అవకాశం ఇచ్చి వారిని ప్రోత్సహించాలనే మంచి ఉద్దేశంతో ఈ సినిమాను తీస్తున్నామని పేర్కొన్నారు. ఐదు ఆరు నెలలుగా డైరెక్టర్ చిత్ర బృందం ఎంతో కష్టపడి పని చేస్తున్నారని గుర్తు చేశారు. ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ సినిమా ఉండబోతుందన్నారు ఎంతో అనుభవం ఉన్న వారు చేసినట్లు తమ బృందం సినిమాను చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ సినిమాను ఆదరించి మమ్ములను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్లు మల్లిగారి మహేందర్, కో డైరెక్టర్ వికాస్, మ్యూజిక్ డైరెక్టర్ సుధా శ్రీనివాస్, రమేష్, యాక్టర్ అంజి మామ పాల్గొన్నారు.



## బాలు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 2నవంబర్ 30 రోజున ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఆదివారం నాడు దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నాయకులు నేనావత్ బాలు నాయక్ చింతపల్లి కాంగ్రెస్ పార్టి కార్యాలయానికి వచ్చిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేవరకొండ కిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాసారం శీను, గూడెల్లి వెంకటయ్య ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడిన నియోజకవర్గంలోని కార్యకర్తలకు , నాయకులకు , ప్రజాప్రతినిధులకు , ఎంతో ఆదరాభిమానాలతో ఓటు వేసిన ప్రజలకు , అడుగడుగునా సహకరించిన విలేఖరులకు , అధికారులకు , అనధికారులకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసారపు శీను,గుడెల్లి వెంకటయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## 20వేల రూపాయలు ఆర్థిక సాయం రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 2రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన వడ్డెర జంగయ్య అనే వ్యక్తి కి గత నాలుగు సంవత్సరాల క్రితం తలకొండపల్లి నుండి ఆమనగల్లు రహదారి పై రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయి నడవలేని సితిలో ఉన్నాడు ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి మూడు చక్రాల బండినీ వడ్డెర జంగయ్య తండ్రి కృష్ణయ్య ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా వారికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు రఘువీర్ సాయికుమార్ పాల్గొన్నారు



## బిఆర్ఎస్ దే విజయం కెసిఆర్ ఏ హెట్రిక్ సీఎం ఎగ్జిట్ పోల్స్ అన్ని గాలి బుడగలు..డా.ఎల్చల దత్తాత్రేయ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 2.. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా ఓయూ జేఏసీ అధ్యక్షుడు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఎల్చల దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఎవరు గెలుస్తారనే ఓటరు నిర్ణయం ఈవీఎంలో నిక్షిప్తమై ఒక నిశ్శబ్ద విప్లవం లా కొనసాగుతుందని నరాలు తెగే ఉత్కంఠలో మళ్ళీ గెలిచేది బిఆర్ఎస్ మాత్రమే అని, ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ స్వయం ప్రకటితాలే అన్నా రు. బలుపులును చూసి గెలుపు అనుకుంటే పొరపాటే అని చెప్పారు. ముచ్చటగా మూడోసారి ఈ రాష్ట్రాన్ని పాలించేది కేసీఆర్, సంక్షేమ పథకాల రారాజు ఈ రాష్ట్రాన్ని సాధించిన మహా నేత కెసిఆర్ చేతిలోనే ఈ రాష్ట్రం సురక్షితంగా ఉంటుందన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఓటర్ తన మదిలో కేసీఆర్ పాలనను సంక్షేమ రాజ్యాన్ని గుర్తు చేసుకుంటూ కారు గుర్తుపై ఓటు వేసి కెసిఆర్ విజయాన్ని ఈవీయంలో నిక్షిప్తపరిచారని కాంగ్రెస్ పార్టీ స్వయం ప్రకటిత ఎగ్జిట్ పోల్స్ తో తాత్కాలిక ఆనందాన్ని పొందుతుందన్నారు. మందాల భాస్కర్ మాట్లాడుతూ కొన్ని గంటల్లోనే ఎవరి భవిష్యత్తు ఏంటో ప్రజల ఓటు నిర్ణయం ప్రకటన వెలువడనుందని ముమ్మాటికి కేసీఆర్ ఏ గెలుస్తాడు మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి ఫౌండర్ చైర్మన్ మందాల భాస్కర్,నాయకులు పసర కొండ కిషోర్,బొమ్మ కంటి సత్యపాల్,అనిల్ ప్రజాపతి, అర్జున్,కొప్పుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## నేడే కౌంటింగ్ అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 2నెలరోజులుగా కాళ్లకు చక్రాలు నోటికి మైకులు పెట్టుకుని ప్రచారం చేసి ఓట్ల కోసం శ్రమించిన నాయకుల ఫైనల్ రిజల్ట్ నేడు తేలిపోనుంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్ సర్వేలు కొందరికి సంతోషం, మరికొందరికి టెన్షన్ పెడుతుండగా నేడు ఉదయం 8 గంటల నుంచి ప్రతి రౌండ్ లో వెలువడే ఫలితాలు వారి హార్ట్ బీట్ ను పెంచేయనున్నాయి. సాయంత్రానికి గెలుపు సంబరాలు, నైతిక విజయాల నిట్టూర్పులు ఆందోళనలు ఆక్రందనలు వినిపిస్తాయి.



## జగిత్యాల జిల్లా లోఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం పటిష్ట బందోబస్తు

## ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటలె సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్

### జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్2శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ యొక్క 144 సెక్షన్ ఆది వారం ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.144 సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం,సభలు,సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని వాటిని నిర్వహించ కూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రేపు ఉదయం వరకు పోలీసులు కౌంటింగ్ అధికారులు సిబ్బంది విధులలో ఉంటారని స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన వి ఆర్ కె కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు, లెక్కింపునకు హాజరు అయే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటల్స్, పేలుడు కారణం అయే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు మరియు తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుంది అని జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.



## ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు: ఎస్పీ డా.వినీత్

### ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు:జిల్లా ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 02(వార్త మిర్రర్): తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ అన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం సభలు,సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అభ్యర్థులు,ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు,లైటర్,ఇంక్ బాటల్స్,పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే పోలీసుసిబ్బందికి సహకరించాలని కోరారు.ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుంది అన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.



## రాష్ట్రంలో కాంగ్రెస్ దే అధికారం భారీ మెజార్టీతో వివేక్ గెలుపు

### కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్

మందమర్రి, డిసెంబర్ 02,వార్త మిర్రర్:–రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని, చెన్నూరులో సైతం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి భారీ మెజార్టీతో గెలుస్తారని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి సదానందం యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.శనివారం పట్టణంలోని ఇందూ గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశంలోని ప్రజలందరూ చైతన్యవంతులు అయ్యారని, రాష్ట్రంలో కాంగ్రెస్ రావాలి, మార్పు రావాలని నినాదం బాగా పని చేసిందన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ పార్టీ గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలందరూ కంకణం కట్టుకొని పనిచేశారని, చెన్నూరులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ విధానాలతో విసిగి చెందిన ప్రజలు వివేక్ వెంకటస్వామి గెలుపే లక్ష్యంగా ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, ఉద్యోగ, ఉపాధి కల్పన, సుస్థిర పాలన అందించడం జరుగుతుందని తెలిపారు.అన్ని ప్రభుత్వ శాఖలకు స్వయంప్రతిపతి కల్పించి, పత్రికా, పోలీస్ వ్యవస్థలకు ప్రత్యేక గౌరవం ఇవ్వనున్నారన్నారు. వివేక్ వెంకటస్వామి విజయం కోసం శ్రమించిన అన్ని వర్గాల ప్రజలకు, పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసి, ప్రజల ఆశీర్వాదం పొందబోతుందని, ఇప్పటికే అన్ని సర్వేల్లో కాంగ్రెస్ పార్టీ 80 స్థానాలలో పైగా విజయం సాధిస్తుందని అని చెబుతుంటే, బిఆర్ఎస్ నాయకులు మాత్రం సర్వేలను తప్పు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవంతో ఉన్నారని, త్వరలోనే విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ పోరులో గెలుపు ఎవరిది...? నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

### ఐజా కళాశాలలో ఓట్ల లెక్కింపులెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి





మందమర్రి డిసెంబర్ 2: వార్త మిర్రర్రాష్ట్రంలో ఉత్కంఠ భరితంగా సాగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో, ప్రజా తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందో ఆదివారం తెలియనుంది. మంచిర్యాలలోని ముల్కల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని మంచిర్యాల(జనరల్ ),చెన్నూరు(ఎస్సీ), బెల్లంపల్లి(ఎస్సీ) మూడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరగనుంది. ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుండగా,ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించి, అనంతరం 8 గంటల 30 నిమిషాల నుండి ఈవీఎంలు లెక్కింపు ప్రారంభించడం జరుగుతుంది. ఉదయం 10 గంటల లోపు తొలివిడత ఫలితాలు వెల్లడి కానున్నాయి.మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు ప్రాంగణంలో కట్టుదిట్టమైన మూడంచెల భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని,ఓట్ల లెక్కింపు నేపథ్యంలో కౌంటింగ్ సెంటర్లు, పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించడంతోపాటు,విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచ, తదితర సంబరాలపై సైతం ఎన్నికల అధికారులు నిషేధం విధించారు. అదేవిధంగా వైన్స్, బార్లు, లిక్కర్ అమ్మకాలపై సైతం నిషేధం విధించారు. కౌంటింగ్ కేంద్రంలోకి కేవలం ఎన్నికల అధికారులు జారీ చేసిన పాసులు కలిగిన ప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు మాత్రమే అనుమతిని జారీ చేశారు. కాగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించి 14 టేబుల్ లా చొప్పున మంచిర్యాలలో 21 రౌండ్లు, చెన్నూరులో 17 రౌండ్లు, బెల్లంపల్లిలో 17 రౌండ్లు, ఓట్ల లెక్కింపు జరగనుంది .ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు గెలుపు పై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో హొరాహొరి....సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులు హొరాహొరీగా పోరు నిర్వహించారని చెప్పవచ్చును. మంచిర్యాల(జనరల్) నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు (బిఆర్ఎస్),మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు(కాంగ్రెస్),వెర్రబెల్లి రఘునాథ్ లు ఎన్నికల బరిలో నిలిచి, నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు.గెలుపే ధ్యేయంగా ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసుకునేందుకు సభలు, సమావేశాలతో పాటు ఓటర్లకు తాయిలాలు అందిస్తూ, ఎన్నికల బరిలో గెలిచేందుకు,ప్రజల అనుగ్రహం పొందేందుకు నానా తండాలు పడ్డారు. తాయిలాల పంపిణీలో జరిగిన గొడవలు రచ్చకెక్కి, దాడులు సైతం జరగడంతో అభ్యర్థులు,వారి పార్టీ శ్రేణులు ఆందోళనలు సైతం నిర్వహించారు.నువ్వా నేనా అంటూ సాగిన త్రిముఖ ఎన్నికల సమరంలో గెలుపు ఎవరిని వరిస్తుందో ఆదివారం తెలుస్తుంది. చెన్నూర్ లో.... జిల్లాలోని చెన్నూరు(ఎస్సీ) నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎమ్మెల్యే విప్ బాల్క సుమన్(బిఆర్ఎస్)కు పోటీగా మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి(కాంగ్రెస్) నుంచి బరిలో నిలవడంతో చెన్నూరులో ఎన్నికల పోరు రసవత్తరంగా సాగిందని చెప్పవచ్చును.ఎత్తులకు పైఎత్తులు, చేరికలతో చెన్నూరు రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ పై ఐటి,ఈడి దాడులతో చెన్నూరు నియోజకవర్గం రాష్ట్రం దృష్టిని ఆకర్షించింది. జిల్లాలో మిగతా నియోజకవర్గాల కన్నా చెన్నూరు నియోజవర్గంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దృష్టి కలదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉండగా ఇరుపార్టీల గల్లీ లీడర్ల వ్యవహరించిన తీరు పార్టీలపై ప్రజల్లో కొంత అసంతృప్తి చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో పోలైన సైలెంట్ ఓటింగ్ పై అభ్యర్థులలో కొంత భయాందోళన సైతం లేకపోలేదు. బిజెపి అభ్యర్థి దుర్గం అశోక్ కు స్థానికుడిగా,సామాజిక సేవకుడిగా ప్రజల్లో తనకున్న ఆదరణతో గెలుపు పై ఆశలు పెట్టుకున్నప్పటికీ అవి ఏ మేరకు సహాయం చేస్తాయని వేచి చూడాలి. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రం ఒకరిపై ఒకరు రణ రంగాన్ని తలపించేలా విమర్శ, ప్రతి విమర్శలతో పాటు ఎత్తులకు పైఎత్తులతో ఎన్నికల సమరంలో నిలిచారు. ఓట్ల లెక్కింపులో ఎవరి భవితవ్యం ఏమిటని ఆదివారం తేలనుంది. బెల్లంపల్లి లో..... అదే విధంగా మరో ఎస్సీ నియోజకవర్గమైన బెల్లంపల్లి లో ప్రస్తుత ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య(బిఆర్ఎస్), మాజీ ఎమ్మెల్యే గడ్డం వినోద్(కాంగ్రెస్)ల మధ్య రసవత్త పోరు సాధన సాగింది. బిజెపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి అనుకున్న స్థాయిలో ప్రచారం నిర్వహించలేదు. ఈసారి బెల్లంపల్లిలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినోద్ తీవ్రంగా కృషి చేశారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై గల ఆరోపణలు, అభియోగాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడుతూ సభలు,సమావేశాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సైతం స్థానికతతో పాటు తొమ్మిది ఏండ్లలో చేసిన పాలన అభివృద్ధిపై, టిఆర్ఎస్ సంక్షేమంపై నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తూ, తన ఆరోగ్యం సహకరించకపోయిన సభలు, సమావేశాలతో తనదైన శైలితో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. జిల్లాలో మూడు నియోజకవర్గాలలో ప్రధాన పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించగా,అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదం ఏ మేరకు పొందుతారో నేటి ఎన్నికల ఫలితాలలో వెల్లడి కానుంది.



## ప్రియాంక పాఠశాలలో కరాటే గ్రాండ్ బెల్ట్ టెస్ట్

### బ్లాక్ బెల్ట్ శిక్షణకు పది మంది విద్యార్థినులు ఎంపిక

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్2ఇబ్రహీంపట్నం ప్రియాంక పాఠశాలలో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో భాగంగా గ్రాండ్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రియాంక స్కూల్ ప్రిన్సిపల్ నీలం చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగింది. ప్రియాంక స్కూల్, ఇబ్రహీంపట్నం హై స్కూల్, ఆరుట్ల పాఠశాలలకు సంబంధించిన 100 మంది విద్యార్థినులకు కరాటే గ్రాండ్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ ఛాంపియన్షిప్ గ్రాండ్ బెల్ట్ టెస్టులో పదిమంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి స్థానంలో ప్రియాంక పాఠశాల విద్యార్థిని డి.దీక్షిత నిలిచారు. అదే విధంగా దీక్షిత తో పాటు తొమ్మిది మంది గ్రాండ్ బెల్ట్ టెస్టులో ఉత్తీర్ణత పొంది, బ్లాక్ బెల్ట్ శిక్షణకు ఎంపికయ్యారని ప్రియాంక స్కూల్ ప్రిన్సిపల్ నీలం చెన్నయ్య, చోటో బూడో గ్రాండ్ మాస్టర్ కరాటే తెలంగాణ అధ్యక్షుడు అశోక్ కుమార్ తెలిపారు. ఎంపికైన వారుడి.దీక్షిత, కె.కీర్తన, ఐషా, పి.నేహా, ఎం.అక్షయ,చి.హెచ్ ప్రణతి, జి అక్షర సిహెచ్ పూజ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గొల్లూరి భువన్ వాసుదేవ్ జన్మదిన వేడుకలు

### బంధు గణం.! మిత్రగణం తో

### సాంప్రదాయ పద్ధతిలో పుట్టినరోజు వేడుకలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిహయత్ నగర్ లక్ష్మీ భవాని కాలనీ శ్రీకరన్ నిలయంలో భారతీయం చైర్మన్ వివేకానంద మెడికల్ సెంటర్ అధినేత డా”రమేష్ సాగర్ సైనా సాగర్ చిన్న కుమారుడు భువన్ వాసుదేవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా భక్తి గీతాలతో భువన్ వాసుదేవ్ మిత్ర బృందంతో ఆటపాటలతో పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బందు మిత్రులు వార్తా మిర్రర్ యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ మంజుల సింధుజ శివానంద్ సాగర్ రసాల మహేష్ కుమార్ హిందుజా విజయలక్ష్మి సిద్ధార్థ సాగర్ నేర్లకంటి అరుణ. మనీష్ సాగర్ రమణ రెడ్డి మధుసూదన్ రెడ్డి వేణు యువన్ వాసుదేవ్ హైందవి హన్సిక హారిక లక్ష్మి తనిష్క తదితరులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు




## పొంగులేటికే సీఎం పదవి ఇవ్వాలి

మందమర్రి,డిసెంబర్ 02,వార్త మిర్రర్:–ఖమ్మం జిల్లా నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేరడంతోనే కాంగ్రెస్ లో వరుస చేరికలతో కొత్త జోష్ వచ్చి, పార్టీ అధికారంలోకి వస్తుందని, దానిని దృష్టిలో పెట్టుకొని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని (తెలంగాణ మాదిగ జేఏసి) రాష్ట్ర అధ్యక్షుడు చిలుక సంతోష్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.పట్టణ ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభ విజయవంతం కావడానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కారణమని, అధికార పార్టీ అనేక ఇబ్బందులు పెట్టినా సభను విజయవంతం చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరిన అనంతరమే పార్టీలో చేరికలు ఊపందుకున్నాయని, తెలంగాణ ఉద్యమకారులు నల్లాల ఓదెలు,డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు,పిడమర్తి రవి,వేముల వీరేశం తదితర అనేకమంది కాంగ్రెస్లో చేరాలని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు కాంగ్రెస్ తొలి ముఖ్యమంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రకటించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ యువజన జిల్లా అధ్యక్షుడు ఉప్పులేటి శేఖర్, నాయకులు కుమార్, రాజేష్, రాజు, స్వామి, రఘు, వేణు, శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## పోస్టల్ బ్యాలెట్ ల అవకతవకలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

### పోస్టల్ బ్యాలెట్ బాక్స్ లు ఖాళీగా దర్శనం

### రిటర్నింగ్ అధికారి తప్పిదమే

### సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 2ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.నవంబర్ 29వ తేదీ నాటి పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూమ్కు పంపించని అధికారులు.ఈ విషయం తెలిసి ఆర్డీవో కార్యాలయానికి భారీగా చేరుకుని ఆందోళన చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. కాంగ్రెస్ నాయకుల ఆందోళనతో పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్రూమ్కు తరలించిన అధికారులు. స్ట్రాంగ్ రూమ్కు సీల్ వేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం. పోస్టల్ బ్యాలెట్ తరలించిన తరువాతే సీల్ వేసిన అధికారులు. పోలింగ్ జరిగి రెండు రోజులు దాటినా స్ట్రాంగ్రూమ్కు తాళం లేకపోవడం పోస్టల్ బ్యాలెట్ బాక్సులు తెరిచి అవి ఖాళీగా దర్శనం ఇవ్వడంతో కాంగ్రెస్ నాయకుల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి ఆర్డీఓ అనంత రెడ్డి ని నిలదీసి, సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఉద్రిక్తత. విషయం తెలిసి ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్.కాంగ్రెస్ పార్టీ నేతలతో మాట్లాడిన ఎన్నికల అధికారి. మరోసారి రిపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు.కలెక్టర్ భారతి హెూలీ కేరి, ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగం డిసిపి, ఏసీపి ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని కట్టడి చేశారు. నిజానిజాలను విచారించి చర్యలు తీసుకుంటామనగా ఆందోళన సద్దుమణిగింది.

# సంపాదకీయం

## కంపెనీల పురుగు మందుల వ్యాపారం!

ఆహార పంటల ఉత్పత్తిలో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగం తీవ్రరూపం దాల్చింది.అవి లేకుండా దిగుబడులు రాని పరిస్థితి ప్రపంచ వ్యాపితంగా ఏర్పడింది. పురుగుమందుల వినియోగం నిరంతరం సేద్యంలో పెరుగుతూ ఉండటంతో వాటి ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతున్నాయి. వినియోగం పెరుగుదల బడా పురుగు మందుల కంపెనీలకు లాభాల బాట పట్టిస్తున్నది. గత మూడు దశాబ్దాల్లో పురుగు మందుల వాడకం చాలా ఎక్కువగా వుంది. ప్రపంచ వ్యాపితంగా 2019లో వ్యవసాయ పురుగు మందుల వాడకం 4.19 బిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది హెక్టార్‌కు 2.69 కిలో గ్రాములుగా ఉంది. ప్రపంచ వ్యాపితంగా వినియోగించే పురుగుమందుల్లో సగానికి పైగా వినియోగించే ప్రాంతం ఆసియా పసిపిక్. పంట భూమిలో అత్యధికంగా పురుగు మందుల వినియోగించే ప్రాంతం ఆసియా, అమెరికా. భారత దేశంలో పురుగు మందుల తయారీ 1952లో ప్రారంభమైంది. బెంజిన్ హెక్సాక్లోరైడ్, దాని తర్వాత డిడిటి ఉత్పత్తి జరిగింది. 1958లో భారత దేశం 5 వేల మెట్రిక్ టన్నుల పురుగుమందుల ఉత్పత్తి జరిగింది. 1990ల మధ్య కాలంలో 145 పురుగు మందుల నమోదుతో ఉత్పత్తి 85 వేల టన్నులకు పెరిగింది.క్రమంగా 90 వేల టన్నుల వార్షిక ఉత్పత్తితో ఆసియాలో పురుగు మందులు ఉత్పత్తి చేసే ప్రముఖ దేశాల్లో భారత దేశం ఒకటిగా ఉంది. భారత దేశం ప్రధానం వ్యవసాయ ఉత్పత్తిదారుగా ఉంది. దీనిపై 100 కోట్ల దాకా ప్రజలు ఉపాధి పొందుతున్నారు. భారత దేశ రైతు సేద్యం ఇప్పటికీ వెనకబడే ఉంది. పాలకుల చేయూత లేకపోవడమే దానికి కారణంగా వుంది. పంటలకు చీడపీడల బెడద రైతాంగాన్ని వెన్నంటి వస్తూనే ఉంది. మొదట తెగుళ్ల నివారణకు రైతాంగం సాంప్రదాయ పద్ధతుల్లో బూడిద, వేప పిండి, వేప పసరు మొదలైనవి రైతాంగం వినియోగించారు.ఆ తర్వాత డిడిటి ఎక్కువ ఉపయోగించారు. 1966లో భారత పాలకులు సస్యవిప్లవం ప్రకటించి అధిక దిగుబడుల కోసం హైబ్రిడ్ విత్తనాలు దిగుమతి చేసుకున్నారు. ఆ విత్తనాలతో పాటు వాటి నుంచి వచ్చే కొత్త తెగుళ్లు దిగుమతి అయ్యాయి. వాటి నివారణకు ఆ కంపెనీలే పురుగుమందులను దేశానికి పంపాయి.ఆ విధంగా రసాయనిక పురుగు మందులు సేద్యంలోకి ప్రవేశించాయి.పురుగు మందుల ఉత్పత్తి: తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోవడానికి విపరీతంగా రసాయనిక పురుగు మందులను వినియోగిస్తున్నారు. 2015- 2022 మధ్య భారత దేశం అంతటా ఉత్పత్తి చేయబడిన పురుగు మందుల పరిమాణం 1000 వేల మెట్రిక్ టన్నులుగా 16- మే -2023న స్టాటిస్టా రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ ప్రచురించింది. 2022 ఆర్థిక సంవత్సరంలో 229 వేల మెట్రిక్ టన్నుల పురుగు మందులు ఉత్పత్తి జరిగిందంటే సేద్యంలో పురుగు మందుల వాడకం ఎంత మోతాదులో జరుగుతున్నదో అర్థమవుతుంది. 2020-2022 సంవత్సరాల్లో భారత ప్రభుత్వం ప్రచురించిన డేటా ప్రకారం వార్షిక పురుగు మందుల వాడకం 40 వేల మెట్రిక్ టన్నులగా ఉంది. భారతీయ మార్కెట్: పురుగు మందుల ఉత్పత్తిలో కీలక రసాయనం అయిన మాలిక్యూల్స్ తయారు చేసే కంపెనీలు భారత్ లో దాదాపు 80 దాకా ఉన్నాయి. ఫార్మలేషన్ (తుది ఉత్పాదన) రూపొందించే కంపెనీలు 2 వేలు ఉన్నాయి. మాలిక్యూల్స్ తయారీకి కావాల్సిన ముడి సరుకు విదేశాల నుండి దిగుమతి అవుతుంది. దీని ధర కంపెనీల ఇష్టానుసారంగా ఉంటుంది. ఫలితంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ కంటే భారత దేశంలో పురుగు మందుల ధర 40% ఎక్కువ. దేశంలో18 వేల కోట్ల రూపాయల పురుగు మందుల వ్యాపారం జరుగుతున్నది. 50 లక్షల మంది ఈ రంగంలో ఉన్నారు.ప్రమాదకర బిల్లు: పురుగు మందుల తయారీలో వున్న భారతీయ కంపెనీల మనుగడ సంక్షోభంలో పడే పరిస్థితి ఏర్పడింది. మోడీ ప్రభుత్వం పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ బిల్లు 2017 తీసుకు వచ్చింది. ఈ బిల్లు బహుళ జాతి కంపెనీలకు మరింతగా సహకారాన్ని అందిస్తుంది. ఈ బిల్లు అమలులోకి వస్తే దేశీయ కంపెనీల మనుగడ కష్టమని పరిశ్రమ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఇక్కడి మార్కెట్లో ఎంఎన్‌సిలు 40% దాకా ఒప్పందాలు చేసుకున్నాయి.నమోదు కాకున్నా విక్రయాలు: ఇన్‌సెక్టిసైడ్స్ యాక్టు 1968 ప్రకారం భారత్‌లో విదేశీ కంపెనీలు పరుగుల మందులు విక్రయించాలంటే సెంట్రల్ ఇన్ సెక్టిసైడ్స్ బోర్డు అండ్ రిజర్వేషన్ కమిటీలో మాలిక్యూల్ (రసాయనం) నమోదు తప్పనిసరి. అది సెక్షన్ 9(3) కింద నమోదు జరుగుతుంది. ఇదే మాలిక్యూల్ భారత కంపెనీలు తయారు చేయాలంటే సెక్షన్ 9(4)కింద దరకాస్తు చేయాలి. రిజిస్ట్రేషన్ లేకుండానే 2007 నుంచి భారత్‌లో పలు విదేశీ కంపెనీలు 127 ఉత్పత్తులను విక్రయిస్తున్నాయి. వీటి వ్యాపారం సాలీనా రూ. 7 వేల కోట్లు. మోడీ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం నాణ్యతను కూడా పరీక్షించడం లేదు.సుమారు 100 మాలిక్యూల్స్‌ను ఎంఎన్‌సిలు తమ చేతుల్లో పెట్టుకుని భారత్ మార్కెట్‌ను శాసిస్తున్నాయి. ఎంఎన్‌సిల చేతుల్లో వున్న ఫార్మేషన్‌ను భారతీయ కంపెనీలు తయారు చేసేందుకు వీలుగా ఉన్న ఇన్ సెక్టిసైడ్స్ యాక్టులో ఉన్న 9(4) నిబంధనకు మోడీ ప్రభుత్వం తెచ్చిన బిల్లు ప్రమాదంగా ఉంది. యాక్టులో వున్న 9(4) కొనసాగించాలని దేశీయ కంపెనీలు డిమాండ్ చేస్తున్నాయి. దాన్ని కొనసాగించకపోతే భారత కంపెనీల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. బడా కంపెనీల లాభాలు: పురుగు మందుల వ్యాపారంలో సింజెంటా ప్రపంచంలోనే అగ్రగామిగా వుంది. పురుగు మందుల అమ్మకాల్లో దాదాపు 13.3 బిలియన్ల అమెరికన్ డాలర్లను ఆర్జించింది. ఈ అమ్మకాల్లో భారత దేశంలో దీని వాటా 3%గా వుంది. దీన్ని 10 శాతానికి పెంచాలని భావిస్తున్నది. దీని తర్వాత రెండవ అతి పెద్ద పురుగు మందుల కంపెనీ బేయర్స్ క్రాప్ సైన్స్. ఇది బేయర్స్ ఎజి ఉప కంపెనీ. దీని పురుగు మందుల అమ్మకాలు 11.3 బిలియన్ల అమెరికా డాలర్లు. 2021లో విత్తనాలు, పురుగు మందుల అమ్మకాలతో సహా దీని ఆదాయం 20 బిలియన్ల యూరోలుగా ఉంది. భారత దేశంలో దీని వ్యాపా రం విస్తరించి వుంది.బడా కంపెనీలన్నీ గుత్తాధిపత్యం కోసం విలీనాలు, కొనుగోళ్లకు సిద్ధమయ్యాయి. దే కెమికల్ ఇ డిపాంట్, దె నిమోరస్ మధ్య 2017లో విలీనం జరిగింది. 2018లో మోన్ శాంటోను బేయర్ కొనుగోలు చేసింది.రసాయన పురుగు మందుల వినియోగం వలన పొలాల నుంచి ప్రవహించే నీరు స్థానిక నీటి వనరులైన చెరువుల, సరస్సుల్లోకి ప్రవేశించి వాటిని కలుషితం చేస్తాయి. ఈ నీటితో జీవరాసులు చనిపోతాయి. అనేక సర్వేల ప్రకారం పెద్ద ఎత్తున చేపలు చనిపోవడానికి పురుగు మందులే ప్రధాన కారణం. తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా విష పూరిత పురుగు మందులను పైర్లపై చల్లడం వలన ఆహారోత్పత్తుల్లో విషం చేరి ప్రజలు అనేక రోగాలకు గురై చనిపోతున్నారు. పురుగు మందులు పిచికారి చేసే కూలీలు విష వాయువులు పీల్చడంతో ప్రాణాలు కోల్పోతున్నారు.

వేల సంఖ్యలో ఇలాంటి మరణాలు సంభవించాయి. ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వని బడా కంపెనీలు, ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమైన అత్యంత విష పూరిత పురుగు మందులు తయారు చేసి కోట్లాది రూపాయలు లాభాలు పొందుతున్నారు.వాటి ధరలు విపరీతంగా వుండడంతో సేద్యపు ఖర్చులు పెరిగి రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరిగిన సేద్యపు ఖర్చులకు అనుగుణంగా పంటలకు ధరలు లభించక పోవడంతో అప్పుల పాలై ప్రాణాలు కోల్పోతున్నారు. విష పూరిత పురుగు మందులపై కఠినమైన ఆంక్షలు విధించాలని, విదేశీ దిగుమతులను పరిమితం చేయాలని, వాటి నాణ్యతను పరీక్షించిన తర్వాతే అనుమతించాలని, దేశ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పురుగు మందులను ప్రభుత్వ సంస్థలే ఉత్పత్తి చేయాలని యావన్మంది రైతాంగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమించాలి.

# ఆధునికత వైపు ఆదివాసీల భక్తితత్వం!



విలక్షణమైన జీవనం మాదిరిగానే, విలక్షణమైన ఆచార సంస్కృతులకు చిరునామదారులు ఆదివాసులు. మూల సంస్కృతి ఆచారాలను పాటిస్తూనే కాలానుగుణంగా వస్తున్న ఆధునిక మార్పుల్లో భాగస్వాములవుతున్నారు. ఆధ్యాత్మికత, భక్తి భావానికి గల భేదాలు తెలియని ఈ గిరిజనులకు తెలిసిందల్లా నమ్మకంతోముడిపడ్డ భక్తి మాత్రమే. దానినే ఆచరిస్తారు. వారికి గల సాధారణ పరిజ్ఞానం, మౌఖిక సాహిత్యం వల్ల, ఆధ్యాత్మిక చింతనలు, పునర్జన్మలు, ముక్తి మార్గాలు వారికి తెలియదు. బతికినన్ని రోజులు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా జీవించడం మాత్రమే వారికి అవసరం. వారికి గల నిండైన కృతజ్ఞత, విశ్వాసాల సాక్షిగా నిరాకారులైన వారివారి కుల, గ్రామ దేవర్లతో పాటు వారి వారి ఇలవేల్పులైన నాగోబా, జంగుబాయి, పెర్సపెన్, మేడారం సమ్మక్క సారక్క, గుంజేడు ముసలమ్మ వంటి దైవాలను గౌరవించుకుంటూ మొక్కులు చెల్లించుకుని జీవిస్తుంటారు. వారికి వ్రతాలు, నోములు, పూజలు, మంత్రాలు తదితర వాటితో అవసరం లేదు. వాటిని ఆచరించి అంతులేని పుణ్యం, సంపదలు రావాలని వారు కోరుకోరు.వాటి అవసరం కూడా వారికి లేదు.అనారోగ్యం పాలైతే తెలిసిన మూలిక వైద్యం చేసుకోవడం మనోధైర్యం కోసం వారాంతపు దేవర్ల దగ్గరకు వెళ్లి ఆ పూనకం దేవర్లు చెప్పే, చేసే ధైర్యపు మాటలు చర్యలు ద్వారా మనోధైర్యం పెంచుకొని జబ్బుల బారి నుండి బయటపడుతుంటారు. పంటలు బాగా పండాలని కోరుకుంటారు. పంటలు బాగా పండాయని కృతజ్ఞతతో వారి దేవర్లకు ధాన్యం, ఇప్పసారా, మాంసాహారపు మొక్కులు వంటి వాటిని తీర్థంగా సమర్పించుకుంటారు. ఒక రకంగా గిరిజనుల భక్తి భావనలో కేవలం నమ్మకం, కృతజ్ఞతలు తప్ప ప్రతిఫలాపేక్ష ఏమాత్రం ఉండదు. ఇది ఒకనాటి గిరిజనుల భక్తి భావనల తీరు. అయితే, నేటి ఆధునిక కాలంలో వస్తున్న మార్పుల్లో భాగంగా వీరి భక్తి విధానాలలో మార్పులు వస్తున్నాయి. గిరిజనులలో సంస్కారం, దేశభక్తి, దైవభక్తి పెంపొందించే క్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ తదితర స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఆధునిక దైవాలైన శ్రీరాముడు, ఆంజనేయులు, గణపతి, అయ్యప్పలను పూజిస్తున్నారు. మాల ధారణలు, దీక్షలు మొదలు పెట్టారు.మొదట జంగుబాయి, సమ్మక్క మాల ధారణ దీక్షలకే పరిమితం అయిన వీరు గిరిజనేతరులతో కలిసి, విడివిడిగా కూడా ఈ సంఘటిత భక్తి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగానే ఇటీవల గిరిజన గ్రామాల్లో విరివిగా గణేష్ మండపాలు వెలిశాయి. గ్రామస్థులంతా చందాలు వేసుకుని పూర్తి ఆధునిక పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. నవరాత్రులు మొత్తం పూజలు చేసే ఆర్థిక స్థోమత లేక మూడు లేదా ఐదు రాత్రులతో ముగించి నిమజ్జన చేయడం. అనంతరం సామూహిక అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అయితే, నిమజ్జన శోభా యాత్రల్లో మాత్రం తమదైన డోలు వాయిద్యం, నృత్యాలతో గిరిజన సాంప్రదాయపు ఊరేగింపులు నిర్వహిస్తూ తమ గిరిజన సంస్కృతిని చాటుకోవడం విశేషం. ఇదే క్రమంలో సంక్రాంతి నాడు శ్రీరామ భజన చేస్తూ గిరిజన గ్రామాల్లో పల్లకి సేవలు చేస్తున్నారు. సమీప ప్రాంతాల్లో జరిగే శివరాత్రి నాటి శివ కళ్యాణం, హోలీకి జరిగే వెంకటేశ్వర కళ్యాణం, శ్రీరామ నవమి నాటి సీతారామ కళ్యాణం, నరసింహ జయంతికి జరిపే నరసింహ కళ్యాణం, భద్రాచలం రామాలయంలో శబరిస్మృతి యాత్ర వంటి వివిధ తీర్థాలకు గిరిజనులు అధిక సంఖ్యలో వెడుతున్నారు.గిరిజనుల్లో అధికంగా సామూహిక కార్యక్రమాలు, ప్రయాణాలు వుంటాయి. మద్యపాన వ్యసనం నుండి దూరమయ్యే సదుద్దేశంతోను, సాధారణ ఆరోగ్య కోసం, గిరిజన యువత అధికంగా మాలధారణ దీక్షలు చేపడుతున్నారు. అంజన్న మాల ధారణల వారి సంఖ్య అధికంగా ఉండగా, తరువాత క్రమంలో అయ్యప్ప, దుర్గమ్మ, శ్రీరామ దీక్షదారులు వుంటున్నారు. మరోవైపు విశ్వాస నిధులైన గిరిజనుల్లో కొందరు ఆర్థిక వెసులుబాటు, అనారోగ్యాల నుంచి స్వస్థత పొందే క్రమంలో ప్రభువు సేవకులైన పాస్టర్ల మాటలకు బందీలై చర్చిలకు వెళుతున్నారు. పాస్టర్ల ఆర్థిక పురోభివృద్ధి ప్రత్యక్షంగా చూసిన కొంత మంది గిరిజన యువకులు కేవలం ఆర్థిక అభివృద్ధి ఆశించి పాస్టర్లుగా మారి, నమ్మకాలకు చిరునామాదారులైన తమ కుటుంబాల వారిని చర్చిలకు చేరవేస్తున్నారు. దరిమిల ప్రతి గిరిజన గ్రామంలో చర్చిలు వెలుస్తున్నా యి. ఈ క్రమంలో క్రైస్తవంలోకి నెట్టబడ్డ గిరిజనుల పరిస్థితి చిత్రంగా తయారైంది. వారిదైన గిరిజన సంస్కృతికి సంబంధించిన కొత్తల పండుగ, విత్తనాల పండుగ, వివిధ తెగల, గోత్రాలకు నిర్దేశించిన ఇలవేల్పు పండుగలతో పాటు గ్రామ పండుగలైన ఎల్లమ్మ, పోచమ్మ, పెద్దమ్మ తదితర పండుగలకు, జాతర్లకు దూరంగా వుండాల్సిన దుస్థితి ఏర్పడింది.చివరికి చనిపోయిన సందర్భంలో గిరిజన సంప్రదాయ పద్ధతిలో చేయాల్సిన అంత్యక్రియలు, కర్మకాండలు కూడా పూర్తిగా క్రైస్తవ పద్ధతిలో చేయాల్సిన దుర్మార్గపు పరిస్థితులు ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో ఉన్నాయి. వారికి గల 'నమ్మకం' అనే గుణమే వారిని ఈ బలవంతపు భక్తి భావాలవైపు అడుగులు వేయిస్తున్నది. ఇలాంటి సందిగ్ధ సమయంలో అక్షరాస్యులు, ఉద్యోగులైన గిరిజన యువత ఏర్పాటు చేసుకున్న తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన తదితర గిరిజన సంఘాలు ఈ ఆధునిక భక్తి భావాల పట్ల వ్యతిరేకతను ప్రకటిస్తున్నాయి. ఇంకా వీటిని కట్టడి చేయడానికి ప్రత్యక్ష కార్యాచరణకు కూడా దిగాల్సిన అవసరం ఉంది.మనదైన గిరిజన సంస్కృతికి సంబంధించిన దేవర్లను, ఇలవేల్పులను, ఆదివాసీ వీరులను మాత్రమే పూజించుకోవాలనే చైతన్యం దిశగా ఈ గిరిజన సంఘాల ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. అక్షరాస్యత ద్వారా గిరిజనుల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల వల్ల జీవన విధానంలో చక్కటి మార్పు వచ్చింది.అది ఆనందదాయకమే. నేటి గిరిజన యువతలోని అక్షరాస్యత కేవలం ఉద్యోగాల కోసం, ఆర్థిక వృద్ధి కోసం మాత్రమే కాక తమదైన సాంప్రదాయాలను, సంస్కృతులను, తమ అస్తిత్వాన్ని సంరక్షించుకోవడానికి, తమ జన జాతి ప్రజలను చైతన్య పరచడానికి ఉపకరించాలి. ప్రభుత్వాల పరంగా ఎన్నో అవకాశాలు ముంగిట్లో గల ఆదివాసులు భవిష్యత్తులో తమదైన ఆలోచన శక్తి, చైతన్యంతో ఉత్తమ జీవన విధానంతో కొనసాగి, సంస్కృతి సంరక్షకులై, సదా ఆరోగ్యాలతో సకల అభివృద్ధి సాధించాలి.

# దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శిద్దాం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం విశ్వవ్యాప్తంగా 100 కోట్లకు పైగా దివ్యాంగులు (ప్రపంచ జనాభాలో దాదాపు 15 శాతం) ఉన్నారని తెలుస్తున్నది. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడం, వారి ఆర్థిక/రాజకీయ/సాంస్కృతిక/సామాజిక శ్రేయస్సుకు కార్యాచరణ అమలు చేయడం, వారికి సహానుభూతిని ప్రకటించడం, అవసర చేయూతను స్వచ్ఛందంగా అందించడం లాంటి పలు అంశాలను చర్చించడానికి 1992 నుంచి ప్రపంచవ్యాప్తంగా 03 డిసెంబర్‌న "అంతర్జాతీయ దివ్యాంగుల దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినం-2023 నినాదంగా "ఐక్య కార్యాచరణతో దివ్యాంగుల సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచంలో అతి పెద్ద మైనారిటీ వర్గంగా అంగవైకల్యం కలిగిన వారు ఉన్నారు. అంగవైకల్యంతో బాధ పడుతున్న వ్యక్తుల్లో అనారోగ్యం, పేదరికం, అవిద్య లాంటి సమస్యలు సర్వసాధారణంగా కనిపిస్తాయి. దివ్యాంగులకు విద్య, వైద్య వసతులు కలిపించడం తక్షణావసరం అని భావించాలి.

అంధ ఔత్సాహిక పారిశ్రామిక వేత్త బొల్లం శ్రీకాంత్:

హైదరాబాదులో బొల్లంట్ పరిశ్రమలను స్థాపించిన దివ్యాంగుడు, ఔత్సాహిక పారిశ్రామికవేత్త బొల్లం శ్రీకాంత్ పుట్టుక నుంచే అంధత్వ చీకట్లను ఎదుర్కొన్నారు. 07 జూలై 1991న సీతారాంపురం, మచిలీపట్నంలోకి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శ్రీకాంత్ తన 6వ ఏటనే సమీప పాఠశాలకు 4-5 కిమీ కాలి నడకన వెళ్లి అక్షర యాత్ర ప్రారంభించారు. తోటి విద్యార్థుల నుంచి నిర్లక్ష్యం, నిరాదరణ అనుభవిస్తూనే హైదరాబాదులోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశారు. అనంతరం ఇంటర్మీడియట్లో సైన్స్ గ్రూపులో ప్రవేశానికి ప్రభుత్వం నిరాకరించగా కోర్టు ద్వారా ప్రవేశం పొంది చిన్మయా దివ్యాంగ అంధుల విద్యాలయం నుంచి 98 శాతం మార్కులతో పూర్తి చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. యన్ఐటిలో అడ్మిషన్ పొంగడానికి ప్రయత్నించగా వారు నిరాకరించారు. ఇంజనీరు కావాలనే కాంక్ష పట్టుదల పెరిగి అమెరికాలోని ప్రతిష్టాత్మక మాచెస్ట్యూట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యంఐటీలో ప్రథమ అంతర్జాతీయ అంధ విద్యార్థిగా మేనేజ్‌మెంట్ సైన్స్ కోర్స్ పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. అమెరికాలో పలు కంపెనీల ఉద్యోగాలు వచ్చినా దేశ సేవ చేయాలనే విలక్షణ లక్ష్యంతో ఇండియాకు వచ్చారు. 2012లో హైదరాబాదు చేరి 'బొల్లంట్ పరిశ్రమ'ను స్థాపించి లాభాల బాటన నడుపుతున్నారు. పరిశ్రమను పరుగులెత్తిస్తున్న బొల్లం ఈదడం, చెస్ ఆడడం, క్రికెట్ క్రీడల్లో రాణించారు.

48 మిలియన్ పౌండ్ల పరిశ్రమకు సిఈఓ:


శ్రీకాంత్ ప్రతిభను గుర్తించిన నవ సమాజం పలు పురస్కారాలను అందజేయడం జరుగుతోంది. ఏ పి జె అబ్దుల్ కలాం, ఆచార్య సుదర్శన్ ద్వయంతో కలిసి 'లీడ్ ఇండియా-2020'లో విశిష్ట సేవలను అందిస్తున్నారు. 2011లో దివ్యాంగులకు సమన్వయ కేంద్రాన్ని ప్రారంభించిన శ్రీకాంత్ ఆలోచనల ఫలితంగా బ్రెయిలీ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభమైంది. రతన్ టాటా సహకారంతో స్థాపించిన బొల్లంట్ ఇండస్ట్రీస్ ద్వారా వందల దివ్యాంగులకు ఉద్యోగాలు కలిపించారు. పర్యావరణ హిత దిశగా రీసైకిల్డ్ క్రాఫ్ట్ పేపర్, వ్యర్థాల నుంచి ప్యాకేజ్ ఉత్పత్తులు, సహజ ఆకుల నుంచి పేపర్, వ్యర్థ ప్లాస్టిక్ నుంచి ఉత్పత్తులను చేస్తున్న కంపెనీ సిఈఓగా 48 మిలియన్ పౌండ్ల టర్నోవర్ కలిగిన పరిశ్రమగా మలచగలిగారు. 2016లో సర్జ్ ఇంపాక్ట్ ఫౌండేషన్ స్థాపించి సుస్థిరాభివృద్ధి లక్ష్యం-2030 దిశగా అడుగులు వేస్తున్నారు.

వరించిన పురస్కారాల పంట:



2017లో ఆసియాలోనే 30 మంది ప్రతిభావంతుల ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. యంగ్ సర్వీస్, యూత్ ఎక్సలెన్స్, ఎంటర్‌ప్రూ్యనర్ ఆఫ్ ది ఇయర్, యంగ్ చెంజ్ మేకర్, ఎమర్జింగ్ లీడర్‌షిప్, ఎమర్జింగ్ ఎంటర్ ప్రూ్యనర్, నవ నక్షత్ర సన్మాన్, గ్లోబల్ ఫోరమ్ యంగ్ గ్లోబల్ లీడర్-2021 లాంటి పలు అవార్డులు పొందిన బొల్లం శ్రీకాంత్ నేటి సభ్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బొల్లం శ్రీకాంత్ అసాధారణ జీవితం నేటి యువతకు, ముఖ్యంగా దివ్యాంగులకు ప్రేరణగా నిలవాలనే ఉద్దేశ్యంతో బాలీవుడ్ ఆక్టర్ రాజ్‌కుమార్‌రావు బయోపిక్ తీయడానికి పూనుకోవడం ముదావహం. అబ్దుల్ కలాం అభిమానాన్ని చూరగొన్న శ్రీకాంత్ జీవిత లక్ష్యం దేశ రాష్ట్రపతి కావాలనే ప్రగాఢ వాంఛ తీరాలని కోరుకుందాం. అంధత్వాన్ని సవాళుగా తీసుకొని చీకట్లను చిదిమేస్తూ విజయ ఆకాశాన్ని ముద్దాడుతున్న బొల్లం జీవితం మనందరికీ ఆదర్శం అనుసరణీయం, అభినందనీయం.

# రాష్ట్ర పతులకు ఆదర్శం రాజేంద్ర ప్రసాద్



ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలుచుకునే డా. రాజేంద్ర ప్రసాద్ (1884 డిసెంబర్ 3 1963 ఫిబ్రవరి 28) భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. 1950 నుండి 1962 వరకు రెండు సార్లు రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించాడు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి, భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరాడు. మహాత్మాగాంధీ మద్దతు దారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. 1946 ఎన్నికల తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నాడు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షుడు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన నేత. రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్షియను భాషలలో పండితుడు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ (ముస్లిం పండితుడు) దగ్గరకు పంపించ బడ్డాడు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసాడు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నాడు. అటు తరువాత విద్యకై పాట్నాలో కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నాడు. ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందాడు.1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసాడు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. ఆయన మేధాశక్తికి ఒక ఎక్జామినర్ (పరీక్షకుడు) ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాశాడు. 1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. బి.ఎల్. ఆ తర్వాత ఎం.ఎల్. పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందాడు. . అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్నీ నడిపాడు. అతడు "ద్వాన్ సమాజం" లో క్రియాశీల సభ్యునిగా సేవలందించాడు. అతడు పాట్నా కళాశాలలో1906లో జరిగిన బీహారీ స్టూడెట్స్ కాన్ఫరెన్సు ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడు. ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసాడు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరాడు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించాడు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళాడు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందాడు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందాడు.1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వ విద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింపబడ్డాడు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలో స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితు డై, 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నాడు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాల సమయంలో జాతీయ కాంగ్రెస్ లో చేరాడు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసాడు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరాడు. 1918 లోసర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపాడు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నాడు. అతడు తన లాభదాయకమైన న్యాయవాద వృత్తిని, అలాగే విశ్వవిద్యాలయంలోని అధ్యాపక వృత్తి విధులను తప్పుకున్నాడు. భారతీయ సాంప్రదాయ విధానాలలో విద్యాభ్యాసం అందిస్తున్న బీహార్ విద్యాపీఠాన్ని 1921లో తన మిత్రబృందంతో కలిసి స్థాపించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా నడిపాడు. 1921లో మహాత్మా గాంధీతో ఒకమారు సమావేశం తరువాత, విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశాడు.రాజేంద్రప్రసాద్ 1934 అక్టోబరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. అలాగే 1939లో, నేతాజీ రాజీనామా చేసిన తరువాత, 1947లో ఇంకోసారి, మొత్తం మూడుసార్లు ఆ పదవిని చేపట్టాడు. 1942 ఆగస్టు 8 న క్విట్ ఇండియా సంధర్భంగా అరెస్టు చేసి, బాంకిపూర్ కేంద్ర కారాగానికి తరలించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తర్వాత, 1945, జూన్ 15 న విడిచిపెట్టారు.1946 సెప్టెంబరు 2 న ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 12 మంది మంత్రులను ఎంపిక చేయగా, రాజేంద్ర ప్రసాద్ ఆహారం, వ్యవసాయ శాఖకు మంత్రిగా పనిచేసాడు. 1946 డిసెంబరు 11 న రాజ్యాంగ సభకు అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. కృపాలానీ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజీనామా చేసిన తరువాత 1947 నవంబరు 17 న కాంగ్రెస్ అధ్యక్షునిగా భాధ్యతలు స్వీకరించాడు.భారత స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత 1950 జనవరి 26 న స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించ బడింది. రాజేంద్ర ప్రసాద్ ను తొట్టతొలి రాష్ట్రపతిగా ఎన్నుకున్నారు. భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాధ్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించాడు. ఒక రాష్ట్రపతిగా పక్షపాత ధోరణి లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు.

భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాల నిచ్చేవాడు. 1957లో రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు. దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా స్వతంత్రంగా మెలిగి, ప్రధానిని గానీ పార్టీని గానీ రాజ్యాంగ నిర్మాణంలో జోక్యం చేసుకోనీక, తరువాత రాష్ట్రపతులకు ఉదాహరణగా నిలిచాడు. "హిందూ కోడ్ బిల్" చట్టం పై వివాదాల తరువాత అతను రాష్ట్ర వ్యవహారాల్లో మరింత చురుకైన పాత్రను పోషించాడు. 12 సంవత్సరాల పాటు భారత రాష్ట్రపతిగా సేవలందించి 1962 న పదవీ విరమణ చేశాడు.1963 ఫిబ్రవరి 28 న ఆయన రాం రాం అంటూ కన్ను మూశాడు. దేశ్ రత్న అని పిలువ బడిన ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# క్రీడలు


## నాలుగో టీ ట్వంటీ మనదే..



అస్ట్రేలియాతో జరుగుతున్న టీ ట్వంటీ సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. మూడో టీ ట్వంటీని తృటిలో చేజార్చుకున్న నాలుగో మ్యాచ్ లో మాత్రం సత్తా చాటి 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. రాయ్ పూర్ వేదికగా జరిగిన నాలుగో మ్యాచ్ లో భారత్ టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగింది. ఓపెనర్లు యశస్వి జైశ్వాల్, రుతురాజ్ గైక్వాడ్ మరోసారి మెరుపు అరంభాన్నిచ్చారు. పవర్ ప్లేలో తొలి వికెట్ కు 50 పరుగులు జోడించారు. జైశ్వాల్ 37, గైక్వాడ్ 32 రన్స్ కు ఔటవగా.. తర్వాత శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ నిరాశపరిచారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్, వికెట్ కీపర్ జితేశ్ శర్మ మెరుపు బ్యాటింగ్ చేశారు. అసీస్ బౌలర్లను అటాడుకున్న వీరిద్దరూ భారీ షాట్లతో చెలరేగారు. నాలుగో వికెట్ కు 48 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జితేశ్ శర్మ 19 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్ తో 35 , రింకూ సింగ్ 29 బంతుల్లో 4 ఫోర్లు , 2 సిక్సర్లతో 46 పరుగులు చేశాడు. వీరిద్దరూ ఔటైన తర్వాత భారత్ వరుసగా వికెట్లు కోల్పోయింది. ఫలితంగా టీమిండియా 20 ఓవర్లలో 9 వికెట్లకు 174 పరుగులు చేసింది. అసీస్ బౌలర్లలో ద్వార్షుయిస్ దు వికెట్లు తీయగా.. బెహ్రెండార్ఫ్, సంఘా రెండేసి వికెట్లు పడగొట్టారు. 175 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అస్ట్రేలియా కూడా ధాటిగా ఇన్నింగ్స్ మొదలుపెట్టింది. ఓపెనర్లు తొలి వికెట్ కు 40 పరుగులు జోడిండగా.. కీలక సమయంలో భారత స్పిన్నర్లు వికెట్లు తీశారు. ట్రావిడ్ హెడ్ 16 బంతుల్లోనే 31 రన్స్ చేయగా..మెక్ డెర్మోట్ 19 , ఫిలిప్ 8, హార్డీ 8 పరుగులకు వెనుదిరగడంతో ఆసీస్ వరుస వికెట్లు కోల్పోయింది. అయితే టిమ్ డేవిడ్, మాథ్యూ షార్ట్ క్రీజులో ఉండడంతో మ్యాచ్ ఆసక్తికరంగానే సాగింది. వీరిద్దరూ అడపా దడపా బౌండరీలు కొడుతూ టెన్షన్ పెట్టారు. ఈ పరిస్థితుల్లో దీపక్ చహర్ వరుస ఓవర్లలో వీరిద్దరినీ పెవిలియన్ కు పంపాడు%శా%షార్ట్ 22, టిమ్ డేవిడ్ 19 పరుగులకు ఔటయ్యారు. తర్వాత మాథ్యూ వేడ్ ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. చివరి ఓవర్లలో భారత బౌలర్లు అసీస్ ను కట్టడి చేయడంలో సక్సెస్ అయ్యారు. చివరికి అస్ట్రేలియా 154 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 3 , దీపక్ చహర్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో ఐదు టీ ట్వంటీల సిరీస్ ను భారత్ గెలుచుకుంది. సిరీస్ లో చివరి మ్యాచ్ బెంగళూరు వేదికగా అదివారం జరుగుతుంది.

## నా ఇష్టం.. మళ్లీ ఇలానే చేస్తా

ప్రపంచ కప్ తమ చేతుల్లోనుంచి చేజారిపోయిందన బాధ ఒకపక్క అయితే, ఎన్నో జట్లను ఓడించి ఫైనల్ కు చేరుకుని కప్పును కైవసం చేసుకున్నప్పుడు వచ్చిన ఆనందం మాటల్లో పంచుకోలేనిది. దానిని చూడగానే పడిన శ్రమ అంతా క్షణాల్లో మాయమవుతుంది. విజేతలు ఆ కప్పును చేతుల్లోకి తీసుకుని ముద్దాడి నెత్తి మీద పెట్టుకుంటారు. దీనికోసమే కదా ఇన్నాళ్లు పోరాడింది అనే భావన వారి కళ్లలో కనిపిస్తుంది. కానీ అలా చేస్తే ఆస్ట్రేలియా ఆటగాడు మిచెల్ మార్ష్ ఎందుకవుతాడు.. అందుకే గెలవడం మాకు చిటికెలో పని అని గెలిచిన కప్పు మీద తన కాళ్లు ఉంచాడు. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో క్రికెట్ ప్రియులు, భారత అభిమానులు కలత చెందారు. మిచెల్ చర్యను తప్పు పట్టారు. అతడిపై సోషల్ మీడియాలో నెగెటివ్ కామెంట్లు వెల్లువెత్తాయి. మిచెల్ మార్ష్ మొదటిసారిగా వివాదాస్పద సంఘటన గురించి మాట్లాడుతున్నప్పుడు సోషల్ మీడియా ఎదురుదెబ్బ తనని పెద్దగా బాధించలేదని, తాను చేసిన దానిలో తప్పు ఏమీ కనిపించ లేదని తనని తాను సమర్థించుకున్నాడు. నవంబర్ 19న అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది. ట్రోఫీపై తన పాదాలు ఉంచి విశ్రాంతి తీసుకున్నందుకు మిచెల్ మార్ష్ విమర్శలకు గురయ్యాడు. ఆస్ట్రేలియన్ టాప్-ఆర్డర్ బ్యాటర్ ట్రోఫీపై కాళ్లు చాచి, కుడివైపున బీర్ బాటిల్‌తో దర్జాగా సోఫాలో కూర్చున్నాడు. స్వదేశీ జట్టు ఓటమితో అప్పటికే బాధపడ్డ భారత అభిమానులను ఈ చర్య బాధించింది. భారత పేసర్ మహ్మద్ షమీని కూడా ఈ చర్య తీవ్ర మనస్థాపానికి గురి చేసింది. ఈ ఘటనపై మార్ష్, ఆస్ట్రేలియా టీమ్ మేనేజ్‌మెంట్ ఆస్ట్రేలియా నుంచి ఎలాంటి స్పందన లేదు. "ప్రపంచంలోని అన్ని జట్లు పోరాడే ట్రోఫీ, మీరు మీ తలపై పెట్టుకోవాల్సిన ట్రోఫీ. ఆ ట్రోఫీపై కాలు ఉంచడం నన్ను చాలా బాధించింది" అని ప్రపంచ కప్‌లో ప్రముఖ వికెట్ టేకర్ షమీ అన్నారు.క్రికెట్‌ను ఒక మతంలా అనుసరించే దేశం యొక్క మనోభావాలను దెబ్బతీసినందుకు పశ్చిమ ఆస్ట్రేలియా బ్యాటర్ దేశంలోకి ప్రవేశించడాన్ని నిషేధించాలని మనస్తాపానికి గురైన భారతీయ అభిమాని ప్రధాని మోదీని కోరారు. "భారతీయులు పవిత్రంగా భావించే వాటిపై తన పాదాలను ఉంచడం ద్వారా (భారతీయుల) మతపరమైన మరియు సాంస్కృతిక భావాలను (భారతీయుల) అగౌరవపరిచినందుకు" అతనిపై జీవితకాల నిషేధం విధించాలని కూడా అతడు కోరాడు. మార్ష్ ఈ సంఘటన గురించి మొదటిసారి మాట్లాడుతున్నప్పుడు సోషల్ మీడియాలో తన పై చేస్తున్న వ్యాఖ్యలకు ఏ మాత్రం కలత చెందలేదు. తాను చేసిన దానిలో తప్పు ఏమీ కనిపించలేదని అన్నాడు. పైగా అవకాశం వస్తే, ఆ చర్యను పునరావృతం చేయడానికి ఏ మాత్రం సందేహించనని చెప్పాడు. 'ఆ ఫోటోలో నాకు ఎటువంటి తప్పు కనిపించడంల లేదు. నేను దాని గురించి పెద్దగా ఆలోచించలేదు. నేను సోషల్ మీడియాలో వస్తున్న వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోను. ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడతారు అని అన్నాడు.



## న్యూజిలాండ్‌కు భారీ షాక్.. చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్..

పటిష్ట న్యూజిలాండ్ జట్టుకు బంగ్లాదేశ్ ఊహించని షాకిచ్చింది. సొంతగడ్డపై ఆకాశమే హద్దుగా చెలరేగి కివీస్‌పై భారీ విజయం సాధించింది. తొలి టెస్టులో టిమ్ సౌథీ బృందాన్ని ఏకంగా 150 పరుగుల తేడాతో చిత్తు చేసి చరిత్ర సృష్టించింది. కాగా రెండు టెస్టులు ఆడే నిమిత్తం న్యూజిలాండ్ జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం(నవంబరు 28) ఇరు జట్ల మధ్య సిల్హెట్ వేదికగా తొలి టెస్టు ఆరంభమైంది. ఇందులో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య బంగ్లా 310 పరుగులకు ఆలౌట్ కాగా.. న్యూజిలాండ్ 317 పరుగులు చేసి స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. ఇక రెండో ఇన్నింగ్స్‌ను బంగ్లాదేశ్ 338 పరుగుల వద్ద ముగించగా.. కివీస్ 181 పరుగులకే చాపచుట్టేసింది. బంగ్లాదేశ్ వెటరన్ స్పిన్నర్, తైజుల్ ఇస్లాం ఆరు వికెట్లతో చెలరేగి కివీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. డెవాన్ కాన్వే, కేన్ విలియమ్సన్, టామ్ బ్లండెల్ రూపంలో కీలక వికెట్లు తీసిన తైజుల్.. కైలీ జెమీషన్, ఇష్ సోధి, టిమ్ సౌథీలను కూడా అవుట్ చేసి శనివారం నాటి ఐదోరోజు తొలి సెషన్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. ఇలా బంగ్లా విజయంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. కాగా సొంతగడ్డపై న్యూజిలాండ్‌పై బంగ్లాదేశ్‌కు ఇదే తొలి టెస్టు గెలుపు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ టెస్టు జట్టుకు తొలిసారి సారథిగా వ్యవహరించిన నజ్ముల్ షాంటో ఈ మేరకు చారిత్రాత్మక విజయం అందుకోవడం విశేషం. ఇక గత 18 టెస్టుల్లోనూ బంగ్లాదేశ్‌కు ఇదే రెండో విజయం కావడం గమనార్హం. కాగా.. 332 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ మ్యాచ్ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి తమ రెండో ఇన్నింగ్స్‌లో 113 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. డర్లెల్ మిచెల్ (44 నాటౌట్) మినహా ఇతర బ్యాటర్లంతా విఫలమయ్యారు. లెఫ్టార్మ్ స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ (4/24) నాలుగు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ తీశాడు.

అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 212/3తో శుక్రవారం ఆట కొనసాగించిన బంగ్లాదేశ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 338 పరుగులకు ఆలౌటైంది. ముష్పికర్ రహీమ్ (67), మెహదీ హసన్ మిరాజ్ (50 నాటౌట్) అర్థసెంచరీలు చేశారు. ఇక ఐదో రోజు ఆటలో భాగంగా విజయానికి కివీస్ మరో 219 పరుగులు చేయాల్సి ఉండగా.. స్పిన్నర్ నయీం హసన్ తొలి వికెట్ తీయగా.. తైజుల్ మరో రెండు వికెట్లు తీసి న్యూజిలాండ్ ఓటమిని ఖరారు చేశాడు.

# జాతీయం - అంతర్జాతీయం

## కేంద్ర ప్రభుత్వ అఖిలపక్ష సమావేశం ప్రారంభం



న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న వేళ కేంద్ర ప్రభుత్వం ముందుగా అఖిలపక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించింది. మోడీ 2.0 ప్రభుత్వానికి ఇవి చివరి శీతాకాల సమావేశాలు కానున్నాయి. వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు విపక్ష నేతలు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో.. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ భేటీలో వివిధ రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లు పాల్గొన్నారు. డిసెంబర్ 4వ తేదీ నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో 18 బిల్లులను ప్రవేశ పెట్టాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తుంది. జమ్మూకాశ్మీర్, పుదుచ్చేరిలలో మహిళా రిజర్వేషన్ల వర్తింపు బిల్లులు, ఐపీసీ స్థానంలో తెచ్చే మూడు నేర శిక్షాస్మృతి బిల్లులు ఉన్నాయి. వివాదాస్పద ఎన్నికల కమిషనర్ల నియామకం బిల్లును కూడా ప్రభుత్వం ఈ సమావేశంలో ప్రవేశపెట్టనుంది. ఈ శీతాకాల సమావేశాల్లో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఉన్న సీట్ల సంఖ్యను 107 నుంచి 114కు పెంచే బిల్లు పార్లమెంట్ ముందుకు రానుంది. ఈ బిల్లులతోపాటు 2023-24కు సంబంధించి సప్లిమెంటరీ గ్రాంట్లపై సమావేశాల్లో చర్చ, ఓటింగ్ జరగనుంది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఐపిసి, సీఆర్పీసీలను మారుస్తూ కొత్త బిల్లులను తీసుకురానున్నారు.

## సిఆర్‌పిఎఫ్ జవాన్లకు గాయాలు

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో శనివారం ఉదయం జరిగిన నక్సలైట్ల దాడిలో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లకు, ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. గత ఏడాది వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయిన 54 మంది నక్సలైట్ల జ్ఞాపకార్థం నేటి నుంచి డిసెంబర్ 8 వరకు పీఎల్‌జీఏ వారోత్సవాలు జరుపుకోనున్నట్లు నక్సలైట్లు కరపత్రాలను విడుదల చేశారు. కొన్ని చోట్ల పోస్టర్లను అంటించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన జవాన్లు శనివారం ఉదయం పీఎల్‌జీఏ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆ ప్రాంతం నుండి తొలగిస్తున్నారు. దీంతో ఛత్తీస్‌గఢ్ లోని దంతేవాడలో నక్సలైట్లు.. ఈరోజు ఉదయం సీఆర్పీఎఫ్ జవాన్లు టార్గెట్ గా ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ పేలుడులో సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లకు, అలానే ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా గాయపడిన సీఆర్పీఎఫ్ జవాన్లను చికిత్స నిమిత్తం సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## ఎన్నికల ఫలితాల తరువాత .. ఇండియా ఫోరం భేటీ



న్యూఢిల్లీ: ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, దేశాన్ని రక్షించడానికి మెరుగైన ప్రభుత్వం అవసరమని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఇండియా బ్లాక్ నేతలంతా కలిసి కూర్చుని తమ భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు. కోయంబత్తూరులో సిపిఎం శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీతారాం ఏచూరి మాట్లాడారు. "ఇవి చాలా గట్టి పోటీ ఉన్న ఎన్నికలు కాబట్టి, ప్రధానమంత్రి, హోం మంత్రి, మొత్తం క్యాబినెట్ తీవ్రమైన ప్రచారం చేసినప్పటికీ బిజెపికి, ప్రధాని మోడీకి గెలుపు అంత తేలికైనది కాదు" అని అన్నారు. నిరుద్యోగిత రేటు రికార్డు స్థాయిలో పెరిగిపోయిందని, ప్రపంచ ఆహార సూచీలో భారత్ స్థానం మరింత దిగజారిందని, ప్రజాసంక్షేమం మంటగలిసిందని ఏచూరి విమర్శించారు. గత ఏడాది 40,000కు పైగా కార్పొరేట్ సంస్థలు ఆదాయపు పన్ను పరిధి నుంచి బయటికి వెళ్లాయని పేర్కొన్నారు. ఏప్రిల్ %--% సెప్టెంబర్ మధ్య కాలంలో వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 77 శాతం తగ్గాయని పేర్కొన్నారు.ఇండియా ఫోరమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు సిపిఎం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తన అసమర్థ పాలనకు ఫలితాన్ని చవిచూస్తుందని ఏచూరి అన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ బిజెపి భారీ మూల్యాన్ని చెల్లించక తప్పదని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రభుత్వ మార్పు తప్పక జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగం ప్రకటించిన భారత దేశాన్ని కాపాడుకోవడం కోసం మెరుగైన ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరముందన్నారు. ఇండియా ఫోరమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు సిపిఎం కట్టుబడి ఉంది" అని సీతారాం ఏచూరి అన్నారు.

## 10, 12 తరగతి పరీక్షల్లోడివిజన్, డిస్టింక్షన్ ఇవ్వం : సిబిఎస్ఇ

న్యూఢిల్లీ : 10, 12 తరగతి పరీక్షల్లో డివిజన్, డిస్టింక్షన్స్ ఇకపై ఉండవని కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (సిబిఎస్ఇ) శుక్రవారం తెలిపింది. మార్కుల శాతాన్ని కూడా పేర్కొనరాదని నిర్ణయించింది. ప్రతి సబ్జెక్టులో మార్కులను ఇచ్చే విధానాన్నే కొనసాగిస్తామని, అవసరమైతే ఉన్నత విద్యాసంస్థ, సంబంధిత యజమాని వాటిని లెక్కించుకోవచ్చునని సిబిఎస్ఇ తెలిపింది.'డివిజన్, డిస్టింక్షన్, మార్కుల మొత్తాన్ని ప్రకటించం. అలాగే, ఒక అభ్యర్థి ఐదు కంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకుంటే.. ఇందులో ఉత్తమమైన ఐదు సబ్జెక్టులనే అడ్మిషన్ పొందిన సంస్థ లేదా యాజమాని తీసుకోవచ్చు' అని సిబిఎస్ఇ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యాం భరద్వాజ్ తెలిపారు. మార్కుల శాతాన్ని లెక్కించడం, ప్రకటించడం లేదా తెలియజేయడాన్ని సిబిఎస్ఇ చేయదని భరద్వాజ్ తెలిపారు. తదుపరి ఉన్నత విద్యకు లేదా ఉద్యోగంలో మార్కుల శాతం అవసరమైతే వాటిని ప్రవేశం పొందిన సంస్థ, యజమాని లెక్కించుకోవచ్చునని తెలిపారు. విద్యారంగంలో అనారోగ్య పోటీని నివారించడానికి సిబిఎస్ఇ గతంలోనే మెరిట్ లిస్టులను ఇచ్చే పద్ధతిని నిలిపివేసింది. సిబిఎస్ఇ 10, 12 తరగతుల బోర్డు పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభం కానున్నాయి. భారత్‌తోపాటు 26 దేశాల్లో 28 వేలకు పైగా సిబిఎస్ఇ అనుబంధ పాఠశాలలు ఉన్నాయి. గత సిబిఎస్ఇ 10వ తరగతి పరీక్షకు 21 లక్షలకు పైగా విద్యార్థులు, 12వ తరగతి పరీక్షకు 16 లక్షలకుపైగా విద్యార్థులు హాజరయ్యారు.

## మళ్లీ గాజాలో ఇజ్రాయిల్ బాంబు దాడులు !




గాజా : ఏడు రోజుల పాటు అమలైన తాత్కాలిక కాల్పుల విరమణ గడువు ముగిసిన వెంటనే ఇజ్రాయిల్ మరోసారి బాంబుదాడులకు తెగబడింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 7గంటలకు కాల్పుల విరమణ గడువు ముగిసిపోయింది. వెంటనే తాజాగా జరిగిన దాడుల్లో 109 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుండే గాజా వ్యాప్తంగా అనేక నివాస భవనాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇజ్రాయిల్ వైమానిక బలగాలు దాడులు జరిపాయి. మరణించిన వారిలో అత్యధికులు సామాన్యులే. రఫాలో నివాస భవంతిపై దాడి జరగడంతో అందులోని తొమ్మిదిమంది మరణించారు. సెంట్రల్ గాజాలో జరిగిన దాడిలో ఏడుగురు చనిపోయారు. వందలాదిమంది గాయపడ్డారు. శుక్రవారం నాటి దాడుల్లో మరో పాలస్తీనా జర్నలిస్టు చనిపోయాడని క్వాడ్స్ న్యూస్ నెట్‌వర్క్ తెలిపింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు 70మందికి పైగా పాలస్తీనా జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే బాంబు దాడులు ప్రారంభమైన ప్రాంతాల్లో, దక్షిణ గాజాలో పలుచోట్ల దాడులు మరింత విస్తరించబడతాయని సంకేతాలిస్తూ ఇజ్రాయిల్ సైన్యం కరపత్రాలు జారవిడిచింది. కాల్పుల విరమణను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. దాడులు పునరుద్ధరించిన తర్వాత ఇప్పటివరకు 200కిపైగా లక్ష్యాలపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. ఆ లక్ష్యాల్లో నివాస ప్రాంతాలు, శరణార్థ శిబిరాలు వున్నాయి. ఈ దాడుల్లో 109మంది మరణించారని గాజా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఖాన్ యూనిస్, రఫా నగరాలతో సహా గాజా ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో లక్ష్యాలపై పదాతి, వైమానిక, నావికా బలగాలు దాడులు జరిపా యని సైన్యం తెలిపింది. జబాలి యా శరణార్థ శిబిరంలో నిర్వాసితు లందరూ తలదాచు కుంటున్న స్కూలుపై దాడి జరిగింది. స్కూలును మొత్తంగా కమ్మివేసేలా పొగ అలుముకోవడం వీడియోలో కనిపిస్తోంది. అత్యంత తీవ్రమైన మానవతా సంక్షోభం నెలకొన్న సమయంలో రఫా క్రాసింగ్‌ను తెరిచేందుకు అనుమతించాల్సిందిగా గాజా ఆరోగ్య శాఖ ప్రతినిధి అష్రఫ్ అల్ ఖుద్రా విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణ సమయంలో గాజాలోకి ప్రవేశించిన వైద్య సాయం కేవలం ఒక రోజుకు మాత్రమే సరిపోతుందని చెప్పారు. గాజాలో ఆరోగ్య సేవలం రంగం స్తంభించిపోతోందన్నారు. కేవలం మూడు ఆస్పత్రులు మాత్రమే పనిచేస్తున్నాయని, అవి కూడా పెద్ద సంఖ్యలో రోగులకు సేవలందించేలా లేవన్నారు. ఇప్పటికే ఆస్పత్రులు కిక్కిరిసిపోవడంతో తాజా దాడుల్లో గాయపడిన వారందరూ బెడ్‌లు లేక నేలపైనే ఎక్కడబడితే అక్కడ పడుకుని వుండడం కనిపిస్తోంది. దాడుల నేపథ్యంలో ఈజిప్ట్ నుండి వచ్చే సాయం, ఇంధనం సరఫరాలన్నీ నిలిచిపోయాయని సహాయక అధికారులు తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించేందుకు తాము కూడా కృషి చేస్తున్నామని అమెరికా పేర్కొంది. ఈ విషయంలో ఇజ్రాయిల్, ఈజిప్ట్, ఖతార్‌లతో కలిసి పనిచేస్తున్నామని జాతీయ భద్రతా మండలి ప్రతినిధి తెలిపారు. అమెరికా ప్రభుత్వ మద్దతుతోనే గాజాలో ఇజ్రాయిల్ బాంబు దాడులకు తెగబడుతోందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి విమర్శించారు.



# చక్కని ఆరోగ్యం



## కళ్లను ఆరోగ్యంగా ఉంచే ఆహారాలివే..

మనం ఆరోగ్యంగా ఉండాలంటే.. హెల్దీ ఫుడ్ తినాలి. అలాగే కళ్ల ఆరోగ్యం కోసం కూడా మంచి ఆహారం తినాలి. ఇంద్రియానాం నయనం ప్రధానం అంటారు కదా. కళ్లు బాగుంటే.. జీవితం కూడా బాగుంటుంది. చూపు కోల్పోతే.. సర్వం కోల్పోయినట్లే. చిన్న చిన్న పొరపాట్ల వల్ల కళ్ల ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. ఆ తర్వాత ఎంత బాధపడినా పోయిన కంటిచూపును తిరిగి పొందలేరు. అందుకే ముందే కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉండేలా మంచి ఆహారాన్ని తీసుకోవాలి. ప్రతిరోజూ ఒకేరకమైన ఆహారాన్నే కాకుండా.. అప్పుడప్పుడూ వేరువేరు ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. కంటి చూపును మెరుగు పరచుకోవడంలో చాలా రకాల అహారాలున్నాయి. అవేంటో చూద్దాం. కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచడంలో పాలకూర బాగా పనిచేస్తుంది. ఇందులో ఐరన్, విటమిన్ ఎ, లుటిన్ కూడా ఉంటుంది. పాలకూర తినడం వల్ల కంటి సమస్యలు రాకుండా ఉండటంతో పాటు.. దృష్టి కూడా మెరుగ్గా ఉంటుంది. చిలకడ దుంపలు తీసుకోవడం వల్ల కూడా కంటి చూపు బాగుంటుంది. ఈ దుంపల్లో బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిచూపును మెరుగు పరచి.. వృద్ధాప్యంలో వచ్చే కంటి సమస్యల్ని తగ్గిస్తుంది. అలాగే నారింజలో విటమిన్ సి తో పాటు విటమిన్ ఏ కూడా మెండుగా ఉంటుంది. ఇది తినడం వల్ల కూడా కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఉసిరి కూడా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఉసిరిలో ఉండే విటమిన్ ఏ కంటికి రక్షణగా నిలుస్తుంది. క్యారెట్లు కూడా కంటి ఆరోగ్యానికి మంచిది. వీటిలో లుటిన్, బీటా కెరోటిన్ లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తినడం వల్ల కంటిచూపు మెరుగై.. ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

## మధుమేహం వున్నవారు.. ఈ ఆకుకూరలు తీసుకుంటే?

మధుమేహం చాలా సాధారణ ఆరోగ్య సమస్యగా మారింది. డయాబెటిక్ పేషెంట్లు ప్రతి ఇంట్లో కనిపిస్తుంటారు. సాధారణ వైద్య పరీక్షలు, నడక వంటి తేలికపాటి వ్యాయామాలు, మందుల ద్వారా ఇవన్నీ నియంత్రణలో ఉంటాయి. కొన్ని ఆకుకూరలు తీసుకోవాలనుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్థులు ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఆకుకూరల గురించి తెలుసుకుందాం. మెంతి ఆకులు: మెంతికూరలో యాంటీ డయాబెటిక్ లక్షణాలున్నాయి. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. శరీరం మరింత గ్లూకోజ్‌ను గ్రహించకుండా నిరోధిస్తుంది.కొన్ని అధ్యయనాలు రోజుకు పది గ్రాముల మెంతులు లేదా మెంతి ఆకులను తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తేల్చాయి. కరివేపాకు: కరివేపాకులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుల్లో ప్రత్యేకమైన పీచు పదార్థం ఉంటుంది. ఈ కారణంగా, కరివేపాకు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. జామ ఆకులు: మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామ ఆకులు మేలు చేస్తాయి. ఇవి టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని బాగా తగ్గిస్తాయి. ఈ ఆకుల రసాన్ని తీసుకుని తాగడం వల్ల మన శరీరంలో ఇన్సులిన్ తగిన స్థాయిలో విడుదలవుతుంది. విటమిన్ సి మరియు పొటాషియం వంటి ఖనిజాలు జీర్ణవ్యవస్థ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది గుండె జబ్బులను కూడా నివారిస్తుంది. తులసి ఆకులు: తులసి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఔషధంలా పనిచేస్తుంది. ప్రీ-డయాబెటిక్ , డయాబెటిక్ రాష్ట్రాల్లో ఉన్నవారు దీన్ని రోజూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గినట్లు వెల్లడైంది. దీని వల్ల అధిక కొలెస్ట్రాల్, హైపర్ టెన్షన్ తగ్గుతాయని తేలింది. డయాబెటిక్ లక్షణాలు ఉన్నవారు తమ రోజువారీ ఆహారంలో భాగంగా పైన పేర్కొన్న అన్ని ఆకులను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.


## దురద సమస్య ఇబ్బందిపెడుతున్నదా..?

చలికాలంలో చర్మం పొడిబారడం అనే సమస్య మొదలవుతుంది. ఈ సీజన్ లో చర్మం గరుకుగా, పొడిగా మారుతుంది. ఈ పరిస్థితులలో కొన్నిసార్లు దురద, మంట సమస్య ఉంటుంది. చర్మం పొడిబారడాన్ని తొలగించడానికి ప్రజలు బాడీ లోషన్‌తో సహా అనేక ఉత్పత్తులను ఉపయోగిస్తారు. చర్మం పొడిబారడాన్ని తొలగించడంతో పాటు మీరు దానిని నివారించవచ్చు. ఇందుకోసం చర్మం పొడిబారడానికి కారణమేమిటో తెలుసుకోవాలి. కాబట్టి మీ చర్మాన్ని పొడిబారడం, దురద నుండి రక్షించుకోవడానికి మీరు గుర్తుంచుకోవలసిన విషయాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..! చలికాలంలో ప్రజలు స్నానానికి వేడి నీటిని ఉపయోగిస్తారు. వేడి నీటిని ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. దీని కారణంగా చర్మంపై దురద మొదలవుతుంది. దురదను నివారించడానికి వేడి నీటిని ఉపయోగించడం మానుకోండి. గోరువెచ్చని నీటిని మాత్రమే ఉపయోగించండి. శీతాకాలంలో ఒంట్లో వేడి తగ్గుతుంది. దీని కారణంగా చర్మం పొడిగా మారుతుంది. చర్మం పొడిబారడం వల్ల దురద సమస్య వస్తుంది. ఈ సమస్య రాకుండా ఉండాలంటే శరీరాన్ని హైడ్రేషన్ లో ఉంచుకోవాలి. దీని కోసం తగినంత నీరు త్రాగాలి. చర్మం పొడిబారడం వల్ల దురద సమస్య వస్తుంది. ఇటువంటి పరిస్థితిలో దురదను నివారించడానికి చర్మాన్ని తేమ చేయడం చాలా ముఖ్యం. చర్మాన్ని తేమగా ఉంచడానికి మీరు అయిల్ లేదా బాడీ లోషన్‌ను ఉపయోగించవచ్చు. స్నానం చేయడం వల్ల చర్మం పొడిబారుతుంది. కాబట్టి స్నానం చేసిన తర్వాత చర్మంపై నూనె లేదా బాడీ లోషన్ రాయండి. శీతాకాలంలో చల్లని గాలి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీరు మీ చర్మాన్ని కప్పి ఉంచాలి. చేతులు, కాళ్ళను బాగా కప్పి ఉంచండి. టోపీ లేదా మఫ్లర్‌ని కూడా ఉపయోగించండి. దీనితో పాటు చర్మానికి తగిన పోషణను అందించడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. మీరు బాదం, అత్తి పండ్లను, ఖర్జూరాలను కూడా తీసుకోవచ్చు.



## ఖర్జూరం తినడం ప్రయోజనమేనా..!

చలికాలంలో రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని వలన మీరు సీజనల్ వ్యాధుల నుండి రక్షించబడతారు. రోగనిరోధక శక్తిని పెంచడానికి మీరు మీ అహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చలికాలంలో డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది. దీన్ని తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. దాని వేడి స్వభావం కారణంగా ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. చలికాలంలో ఖర్జూరాలు చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఐరన్, కాల్షియం, మినరల్స్, ఫాస్పరస్, అమినో యాసిడ్స్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. చలికాలంలో ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.చలికాలంలో ఖర్జూరం తింటే జలుబు, దగ్గు రాకుండా ఉంటాయి. నిజానికి చలికాలంలో జలుబు, దగ్గు రావడం సర్వసాధారణం అయితే రోజూ 2-3 ఖర్జూరాలను పాలలో కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరం తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి సులభంగా పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారు ఖర్జూరం తినమని వైద్యులు సూచిస్తున్నారు. ఖర్జూరాన్ని తీసుకోవడం వల్ల తక్షణ బలం లభిస్తుంది. కొంతమంది తరచుగా బలహీనత గురించి ఫిర్యాదు చేస్తారు. వారు ప్రతిరోజూ కనీసం 3-4 ఖర్జూరాలు తినాలి. ఖర్జూరం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ప్రజలు తరచుగా మలబద్ధకం గురించి ఫిర్యాదు చేస్తారు. ఇందులో తగినంత మొత్తంలో పీచు లభిస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేసి జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎవరైనా బరువు పెరగకపోతే శీతాకాలంలో ప్రతిరోజూ ఖర్జూరం తినడం ప్రారంభించండి. ఇది మీ బరువు వేగంగా పెరిగేలా చేస్తుంది. మీకు ఎటువంటి సప్లిమెంట్ అవసరం లేదు.

# బిజినెస్




## పెరిగిన బండ్ల అమ్మకాలుటాటా సేల్స్‌లో మాత్రం తగ్గుదల



న్యూఢిల్లీ : ఆటోమొబైల్ హోల్‌సేల్స్ గత నెల బాగున్నాయి. ఫెస్టివల్‌సీజన్ కావడంతో డీలర్లు భారీగా స్టాక్‌ను కొన్నారు. టాటా మోటార్స్ మినహా అన్ని కంపెనీలూ గ్రోత్‌ను సాధించాయి. ఇది అమ్మకాలలో స్వల్ప క్షీణతను నమోదు చేసింది. మనదేశంలోని అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ అమ్మకాలు వార్షికంగా 3.39 శాతం పెరిగాయి. మిగతా కంపెనీల అమ్మకాలు ఎలా ఉన్నాయో చూద్దాం.. మారుతీ సుజుకి ఇండియా మొత్తం అమ్మకాలు 3.39 శాతం పెరిగి 2023 నవంబర్‌లో 1,64,439 యూనిట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే నెలలో 1,59,044 యూనిట్లుగా ఉన్నాయి. ప్యాసింజర్ వెహికల్స్, కమర్షియల్? వెహికల్స్, థర్డ్-పార్టీ సరఫరాలతో కూడిన మొత్తం దేశీయ విక్రయాలు గత నెలలో 1,39,306 యూనిట్ల నుంచి 1.57 శాతం పెరిగి 1,41,489 యూనిట్లుగా నమోదయ్యాయని మారుతీ సుజుకీ ఇండియా రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. మొత్తం దేశీయ ప్యాసింజర్ వెహికల్స్ (పీవీ) విక్రయాలు 2022 నవంబర్?లో 1,32,395 యూనిట్లతో పోలిస్తే గత నెలలో 1,34,158 యూనిట్లుగా ఉన్నాయి. ఇది 1.33 శాతం వృద్ధిని సాధించింది. 2022 నవంబర్‌లో 19,738 యూనిట్ల ఎగుమతులు ఉండగా, గత నెలలో ఎగుమతులు 22,950 యూనిట్లకు పెరిగాయని మారుతీ సుజుకీ తెలిపింది. టాటా మోటార్స్: టాటా మోటార్స్ అమ్మకాలు ఈ ఏడాది నవంబర్‌లో 1.73 శాతం తగ్గుదలతో 74,172 యూనిట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే నెలలో 75,478 యూనిట్లు విక్రయించింది. సంస్థ మొత్తం దేశీయ విక్రయాలు 2022 నవంబర్‌లో 73,467 యూనిట్లతో పోలిస్తే గత నెలలో 72,647 యూనిట్లుగా ఉన్నాయి. వార్షికంగా ఇవి ఒక శాతం తగ్గాయని టాటా మోటార్స్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) సహా మొత్తం ప్యాసింజర్ వెహికల్స్ (పీవీ) అమ్మకాలు 46,425 యూనిట్ల నుంచి 46,143 యూనిట్లుకు పడిపోయాయి. ఇవి కూడా ఒక శాతం తగ్గాయి. దేశీయ మార్కెట్లో వీటి అమ్మకాలు 46,037 యూనిట్ల నుంచి 46,068 యూనిట్లకు స్వల్పంగా పెరిగాయి.హ్యుందాయ్: తమ మొత్తం విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 3 శాతం పెరిగి 65,801 యూనిట్లకు చేరుకున్నాయని హ్యుందాయ్ మోటార్ ఇండియా తెలిపింది. ఈ సంస్థ 2022 నవంబర్?లో డీలర్లకు 64,003 యూనిట్లను విక్రయించింది. కంపెనీ దేశీయ టోకు విక్రయాలు 48,002 యూనిట్ల నుంచి 3 శాతం వృద్ధితో 49,451 యూనిట్లకు పెరిగాయని హ్యుందాయ్ మోటార్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఎగుమతులు 2022 నవంబర్‌లో 16,001 యూనిట్ల నుంచి గత నెలలో 16,350 యూనిట్లకు పెరిగాయి. బజాజ్ ఆటో: బజాజ్ ఆటోమొబైల్స్? ఈసారి అమ్మకాల్లో 31 శాతం వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో 4,03,003 యూనిట్లను అమ్మింది. పూణేకు చెందిన కంపెనీ 2022 నవంబర్?లో మొత్తం 3,06,719 వెహికల్స్?ను విక్రయించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. గత నెలలో మొత్తం దేశీయ విక్రయాలు (టూవీలర్స్ వెహికల్స్, కమర్షియల్? వెహికల్స్) 2022 నవంబర్?లో 1,52,883 69 యూనిట్ల నుంచి 69 శాతం పెరిగి 2,57,744 యూనిట్లకు చేరుకున్నాయి. ఎగుమతులు 6 శాతం క్షీణించి 1,45,259కి చేరుకున్నాయి. గత ఏడాది ఇదే నెలలో విదేశీ మార్కెట్‌లకు 1,53,836 వెహికల్స్ పంపింది. దేశీయంగా టూవీలర్స్ విక్రయాలు 2,18,597 యూనిట్లుగా ఉన్నాయి. 2022 నవంబర్‌లో విక్రయించిన 1,23,657 యూనిట్ల కంటే ఇవి 77 శాతం ఎక్కువ.

## సెబీకి ముంబయి హైకోర్టు మొట్టికాయలు



ముంబయి: పెట్టుబడులు, స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)కి ముంబయి హైకోర్టు మొట్టి కాయలు వేసింది. ఓ కేసులో కోర్టు ఆదేశాలను పాటించనందుకు శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజా ప్రయోజనాల కోసం సెబీ చర్యలు తీసుకోవాలని.. అందుకోసమే పని చేయాలని ఆదేశించింది. అక్టోబర్‌లో కోర్టు జారీ చేసిన ఆదేశాలను సెబీ పాటించకపోవడంపై తీవ్రంగా స్పందించింది. సెబీ అనుసరిస్తున్న ఇటువంటి విధానం పెట్టుబడిదారులకు ఆ సంస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని న్యాయమూర్తులు జీఎస్ కులకర్ణి, జితేంద్ర జైన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఓ సంస్థలోని మైనారిటీ షేర్ హోల్డర్లకు కొన్ని విచారణ పత్రాలను అందించాలని అక్టోబర్‌లో ఆ కంపెనీని, అదే విధంగా సెబీని హైకోర్టు ఆదేశించింది.

ఈ ఉత్తర్వును ఆ కంపెనీ, సెబి సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. కాగా.. ఆ అప్పీల్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో తిరిగి విషయం ముంబయి కోర్టుకు చేరింది.భారత్ నిధి లిమిటెడ్ తన మైనారిటీ వాటాదారుల, సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించిందని ఆరోపిస్తూ సెబికి వివిధ ఫిర్యాదులు చేశారు. కాగా.. దీనిపై సెబీ దర్యాప్తు ప్రారంభించింది. కంపెనీకి షోకాజ్ నోటీసు జారీ చేసింది. కానీ విచారణ డాక్యుమెంట్లను ఫిర్యాదుదార్లకు ఇవ్వడానికి నిరాకరించింది. దీన్ని సవాల్ చేస్తూ సెబీ చేస్తున్న దర్యాప్తు ప్రహసనంగా ఉందని పిటిషనర్లు ఆరోపించారు. ఫిర్యాదుదారుల సెటిల్‌మెంట్ ఆర్డర్‌ను రద్దు చేసినందున.. ప్రస్తుత పిటిషన్లలో ఏమీ మనుగడలో లేదని సెబీ తాజాగా హైకోర్టుకు తెలిపింది. కాగా.. దీనిపై హైకోర్టు ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. "సెబీ మా ఉత్తర్వులను పాటించడం లేదు. ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదు. ఇది మేము ఊహించడానికి చాలా దూరంగా ఉంది. ఒక పబ్లిక్ బాడీ అయినా సెబీ ప్రజా ప్రయోజనాల కోసం పని చేయాల్సిన అవసరం ఉంది. కోర్టు జారీ చేసిన ఆదేశాలకు లోబడి ఉండాలి. ప్రస్తుత కేసులో సెబీ తీసుకున్న విధానం మమ్మల్ని చాలా ఆశ్చర్యానికి గురి చేసింది. సెబి విధానం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. పార్లమెంట్ ద్వారా అందుబాటులోకి వచ్చిన రెగ్యులేటరీ బాడీ సెబీ తన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి మాత్రమే పని చేయాలి." అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది.

## నవంబర్‌లో తగ్గిన డీజిల్ అమ్మకాలు

న్యూఢిల్లీ: ఈ ఏడాది నవంబర్‌లో డీజిల్ వాడకం తగ్గింది. ట్రాన్స్‌పోర్టేషన్ సెక్టార్‌లో డిమాండ్ తగ్గిందని, దీపావళి కావడంతో చాలా మంది ట్రక్ డ్రైవర్లు సెలవులు తీసుకోవడమే కారణమని ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చెబుతున్నాయి. కిందటేడాది నవంబర్‌లో 73.3 లక్షల టన్నుల డీజిల్ అమ్ముడైందని, కిందటి నెలలో ఈ నెంబర్ 67.8 లక్షల టన్నులకు తగ్గిందని పేర్కొన్నాయి. ఇది 7.5 శాతం తగ్గుదల. ఈ నెలలో డిమాండ్ తిరిగి సాధారణ స్థాయికి చేరుకుంటుందని కంపెనీ అంచనా వేస్తున్నాయి. పెట్రోలియం ప్రొడక్ట్‌లలో ఎక్కువగా వాడేది డీజిలే. మొత్తం పెట్రోలియం ప్రొడక్ట్‌ల వినియోగంలో డీజిల్ వాటా 40 శాతం ఉంటుంది. ఒక్క ట్రాన్స్‌పోర్టేషన్ సెక్టార్‌లోనే 70 శాతం డీజిల్ అవసరం. మరోవైపు ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల పెట్రోల్ సేల్స్ మాత్రం కిందటి నెలలో 7.5 శాతం పెరిగి (ఇయర్ ఆన్ ఇయర్) 28.6 లక్షల టన్నులకు చేరుకున్నాయి. పండుగ సీజన్‌లో పర్సనల్ వెహికల్స్ వాడకం పెరగడమే ఇందుకు కారణం. ఈ ఏడాది ఏప్రిల్ - అక్టోబర్ మధ్య పెట్రోల్ సేల్స్ 9 శాతం (ఇయర్ ఆన్ ఇయర్) పడ్డాయి. ఇదే టైమ్‌లో డీజిల్ అమ్మకాలు 3.2 శాతం తగ్గాయి. దసరా తర్వాత ఈ ట్రెండ్ కొద్దిగా మారింది. కిందటి నెల మొదటి 15 రోజుల్లో డీజిల్ డిమాండ్ (ఇయర్ ఆన్ ఇయర్) 12.1 శాతం పడిందని, చివరి 15 రోజుల్లో పుంజుకుందని ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పేర్కొన్నాయి. మరోవైపు ఈ ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే డిసెంబర్‌లో డీజిల్ అమ్మకాలు 3.6 శాతం పెరిగాయి.



# సినిమా





## ఆ తర్వాత పట్టించుకోను

కొంతకాలంగా నాగ చైతన్య ఏ ఇంటర్వ్యూల్లో పాల్గొన్నా వ్యక్తిగత జీవితంపై ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ప్రతిసారి ఆయన స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా మరోసారి రియల్ లైఫ్ గురించి హోస్ట్ ప్రశ్నలు అడగ్గా నాగచైతన్య సమాధానమిచ్చారు. 'దూత' వెబ్‌సిరీస్ ప్రచారంలో భాగంగా ఓ ఛానల్‌కు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. సమంతతో విడాకులు తీసుకున్న అనంతరం వచ్చిన రూమర్స్‌పై ఆయన స్పందిస్తూ.. "ఓ పాయింట్ తర్వాత నేను దేని గురించి పెద్దగా పట్టించుకోను. నాతో సన్నిహితంగా ఉండే వారికి నిజమేంటో తెలుసు. వ్యక్తిగతంగా కంటే నేను చేసే పనిద్వారా అందరికీ తెలియాలనుకుంటా. అందుకే నేను పనిపైనే దృష్టిపెట్టా. నేను నటించే సినిమాలే మాట్లాడతాయి. నా సినిమాలు ప్రేక్షకులను అలరించి, వాటి ద్వారా వారు నన్ను గుర్తుపెట్టుకుంటే చాలు" అని తెలిపారు. నాగచైతన్య నటించిన తొలి వెబ్‌సిరీస్ 'దూత'. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్ శుక్రవారం ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో విడుదలైంది. ఈ సిరీస్‌లో నాగచైతన్య జర్నలిస్ట్ సాగర్ వర్మ అవధూరిగా కనిపిస్తారు. ఇప్పటికే ఈ సిరీస్ మంచి టాక్ సొంతం చేసుకుంది. మరోవైపు, 'తండేల్' చిత్రంతో బిజీగా ఉన్నారు చైతన్య. చందూ మొండేటి తెరకెక్కించనున్న ఆ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్. మత్స్యకారుల జీవితం నేపథ్యంలో పలు వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందనుంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది.

## ఆత్మసంతృప్తి కోసం ఆ పని చేస్తున్నా






నటి రాశీఖన్నా గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అంటూ చక్కర్లు కొడుతున్న నటి ఈ బ్యూటీ. చాలా బోల్డ్ ఫొటోలను తరచూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ సినీ వర్గాల్లో అటెన్షన్‌కు గురిచేస్తున్న రాశీఖన్నా తెలుగులో కొన్ని హిట్ చిత్రాల్లో నటించి పాపులర్ అయ్యింది. అయితే ప్రస్తుతం అక్కడ అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్‌లో ఎక్కువ దృష్టి సారిస్తోంది. కాగా తమిళంలో అరణ్మణై 4 చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రం త్వరలో తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. కాగా బ్యూటీ గురువారం తన పుట్టినరోజు వేడుకను జరుపుకుంది. పలువురు సినీ ప్రము ఖులు అందించిన శుభాకాంక్షల్లో మునిగిపో యిం ది. కాగా ఈ సందర్భంగా ఆమె తన తోటలో కొన్ని మొక్కలను నాటింది. దీనికి సంబంధించిన ఫొటోలను తన ఇన్‌స్ట్రాగామ్‌లో పోస్ట్ చేసింది. అందులో పేర్కొంటూ 'నా కళ్లను రంజింపజేసే విధంగా, నా ఆత్మను సంతృప్తి పరిచే విధంగా ఈ చిన్న బాధ్యతను తీసుకున్నాను. పలు కారణాలతో మొక్కలు పెంచుతున్నాను. ముఖ్యంగా చెట్టు నాకు సంతోషాన్ని పంచు తుంది. నా పుట్టినరోజు సందర్భంగా సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించే విధంగా ఈ

## తెరపై మరోసారి సందడి చేయనున్న 'సిల్క్ స్మిత'

సినిమా అంటే ఇష్టపడే ప్రతీ ఒక్కరికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు సిల్క్ స్మిత 80లలో అగ్రహీరోలతో కలిసి నటించి తన హాట్ హాట్ అందాలతో ఇండస్ట్రీని ఓ ఊపు ఊపింది. కైపెక్కించే కళ్లతో మత్తెక్కించే అందంతో కుర్రకారు గుండెల్ని పిండేసింది. సిల్క్ స్మిత ఉందంటే చాలు ఆ సినిమాకు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురవాల్సిందే. కాగా నేడు సిల్క్ స్మిత జయంతి. అయితే సిల్క్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని పాన్ ఇండియా స్థాయిలో మరో బయోపిక్ రానుంది. చంద్రికా రవి ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంతో జయరామ్ అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. 'సిల్క్ స్మిత ది అన్‌టోల్డ్ స్టోరీ' అనే పేరుతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. నేడు సిల్క్ స్మిత పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో చంద్రిక.. స్మితలా కనిపించనుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.





## యానిమల్‌లో దుమ్మురేపిన రష్మిక



టాలీవుడ్‌లో 'ఛలో' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రష్మిక మందన్న పుష్ప మూవీతో 'నేషనల్ క్రష్'గా గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం తన గ్లామర్‌తో పాటు అదిరిపోయే యాక్టింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. నేషనల్ క్రష్‌గా దేశవ్యాప్తంగా ఇమేజ్? క్రియేట్ చేసుకున రష్మిక తాజాగా యానిమల్ చిత్రంలో మెప్పించింది. 'యానిమల్' చిత్రంలో రణ్?బీర్? కపూర్‌తో నటించిన ఈ బ్యూటీకి మంచి మార్కులే పడుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం మొదటిరోజే రూ. 116 కోట్ల (గ్రాస్) కలెక్షన్స్ రాబట్టింది. పుష్ప తర్వాత రష్మికకు మళ్లీ ఆ స్థాయిలో పాన్ ఇండియా రేంజ్‌లో ఓ వెలుగు వెలిగింది. ఈ సినిమా కోసం ఆమె భారీగానే రెమ్యునరేషన్ తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. యానిమల్ సినిమా ముందు వరకు ఆమె రూ. 3కోట్ల నుంచి 4 కోట్ల రెమ్యునరేషన్ తీసుకునే వారని టాక్... కానీ యానిమల్ సినిమా కోసం రష్మిక ఏకంగా రూ. 7 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతుంది. యానిమల్ సినిమాలో రష్మిక రోల్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. కథలో ఆమెకు చాలా ప్రాముఖ్యత ఉన్న పాత్రనే ఆఫర్ చేశాడు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా... అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా తన నటన విశ్వరూపం చూపించింది రష్మిక.. కానీ ఇందులో ఎక్కువగా లిప్‌లాక్ సీన్స్‌తో పాటు పలు బోల్డ్ డైలాగ్స్ కూడా రష్మిక చెప్పడం.. అంతే కాకుండా రణబీర్‌తో టాప్‌లెస్ సీన్ చేయడం వంటి వాటికి ఆమె గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఒకరకంగా గ్రేట్ అనే చెప్పవచ్చు. ఆ సీన్స్ కూడా కావాలని కథలో ఇరికించినట్లు ఉండవు.. కథకు మరింత బలాన్ని ఇచ్చేలా అవి ఉంటాయి. అందుకే రష్మిక కూడా ఓకే చెప్పి ఉంటుందని తెలుస్తోంది. ఇందులో రష్మిక కూడా రణబీర్‌కు ఏ మాత్రం తగ్గకుండా తన యాక్టింగ్‌తో ఇరగదీసిందనే చెప్పాలి. సుమారు యానిమల్ కోసం రూ. 200 కోట్లు ఖర్చు పెట్టారని టాక్ ఉంది. ఇంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన యానిమల్ కోసం ఆమెకు ఇచ్చిన రెమ్యునరేషన్ రూ. 7కోట్లు అని టాక్.. ఈ సినిమాలో ఆమె తీసుకున్న రెమ్యునరేషన్‌కు మించి తన రోల్‌లో మెప్పించిందన రష్మిక ఫ్యాన్స్ చెబుతున్నారు. ఈ సినిమా చూసిన వారు ఎవరైనా సరే రష్మిక టాలెంట్‌కు రూ.10 కోట్లు ఇచ్చినా తక్కువే అనడం ఖాయం అంటూ కామెంట్లు చేస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038